ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 15, 2012

పదహారవ సమావేశము, సంపుటము III, నంబరు. 15

ఖరనామ సం. ఫాల్గుణ బ. 8

**THURSDAY, THE 15TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME III, NO.15**

**25 PHALGUN, 1933 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గాప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**గురువారం, మార్చి 15, 2012**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. ప్రకటన.

4. ప్రత్యేక ప్రస్తావన.

5. పిటీషన్స్.

6. అనధికార తీర్మానము.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, మార్చి 15 వ తేది, గురువారం

## పదహారవ సమావేశపు పదిహేనవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN: I have received four adjournment motion notices today.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding the need to discuss about the injustice meted out to the Andhra Pradesh State in Railway Budget and Steep Hike in Railway Fares has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss on the injustice meted out to the Andhra Pradesh State in Railways Budget has been disallowed.

The third adjournment motion notice given by Sri Vitapu Balasubrahmanyam Garu & others regarding the need to discuss about the implementation of G.O.MS No.3 to some of the workers working in T.T.D has been disallowed.

The fourth and last adjournment motion notice given by Dr. K. Nageshwar Garu & others regarding the need to discuss on the injustice meted out to the Andhra Pradesh State in the Railway Budget has also been disallowed.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, డా. కె. నాగేశ్వర్ గార్లు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తరపున రైల్వే శాఖ మంత్రి గారు నిన్నటి రోజున ప్రవేశపెట్టినటువంటి రైల్వే బడ్జెట్ దేశ ప్రజలకు, ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం, అభివృద్ధిని చేకూర్చే పరిస్థితి లేదు. ఈ రైల్వే బడ్జెట్ వల్ల అన్ని వర్గాల ప్రజలూ, ముఖ్యంగా పేద ప్రజలు ఇబ్బందుల పాలయ్యే పరిస్థితి కనపడుతోంది. స్లీపర్ క్లాస్, సాధారణ తరగతి మరియు ఏ.సీ తరగతుల మొదలు ప్లాట్‌ఫారమ్ టికెట్ల వరకు అన్ని రకాల ఛార్జీలను పెంచినటువంటి పరిస్థితి కనపడుతోంది. దీనివల్ల ప్రజలపై అదనపు భారాలు పడే పరిస్థితి కనపడుతోంది. ముఖ్యంగా, రాష్ట్రానికి సంబంధించి రేణిగుంట కోచ్ ఫ్యాక్టరీ విస్తరణ ప్రతిపాదన కాని, విశాఖపట్టణంను జోన్‌గా చేయాలనే అంశం కాని లేనటువంటి పరిస్థితి కనపడుతోంది. నర్సాపురం-కోటిపల్లి రైల్వే ప్రాజెక్ట్ అనేది పేరుకే కనపడుతోంది కాని కేటాయింపులు అనేవి నామమాత్రంగా కనపడుతున్నాయి. ఖచ్చితంగా టిక్కెట్ కొని పద్ధతిగా ప్రయాణం చేసే రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం లేనటువంటి ఇటువంటి బడ్జెట్ వల్ల రాష్ట్రానికి

చాలా పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది కాబట్టి దీనిని సవరించడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈ రైల్వే బడ్జెట్‌లో ఛార్జీలను గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచి ప్రజలపై భారాలు మోపారు. ఈ భారాలు రానున్న కాలంలో మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పెట్రోలు లీటరు రు.78ల నుండి రు.80ల వరకు అమ్మే పరిస్థితి ఉంది. ఇంకా ఎంత వరకు పెరుగుతుందో అర్ధం కావడం లేదు. డీజిల్ రేట్లు మరింత పెరిగే అవకాశం ఉంది. సరుకుల రవాణా ఛార్జీలు పెంచారు. వీటన్నింటి వల్ల రానున్న కాలంలో ప్రజల మీద మరిన్ని భారాలు పడే ప్రమాదం ఉంది కాబట్టి పెంచినటువంటి రైల్వే ఛార్జీలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉంది. పెంచిన ఛార్జీలను ఉపసంహరించుకోవాలని మన శాసన మండలి నుండి తీర్మానం చేసి కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః అధ్యక్షా, ఈ రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి మరల తగు ప్రాధాన్యత లభించలేదు. రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపైనా, కేటాయింపులపైనా రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తిగా ఉందా? అసంతృప్తిగా ఉందా? చెప్పమనండి. కనీసం ప్రభుత్వం తనంతట తానుగా ఒక ప్రకటనైనా చేయమనండి. శాసన మండలిలోనైనా ఈ ఐదు సంవత్సరాలలో రైల్వే బడ్జెట్ కేటాయింపులపై ఒక్కసారి కూడా చర్చించలేదు. ఈ అన్యాయం ఇలాగే జరుగుతూనే ఉంది. అధికారంలో ఉన్న వాళ్లు ఎటూ అడగరు కాబట్టి మనమైనా చర్చ పెట్టకపోతే ఎలా? ప్రభుత్వం ఈ విషయంలో ఏమనుకుంటున్నదో ఈరోజు ఒక ప్రకటన చేయమనండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా,..

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా,..

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu. Please, take your seat. రాజకుమారి గారూ, దేని గురించి?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, రైల్వే బడ్జెట్ గురించి.

మిస్టర్ ఛైర్మన్ ః ఇది మన రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్ట్ కాదు. రైల్వే బడ్జెట్ సెంట్రల్ సబ్జెక్ట్.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, గతంలో సికింద్రాబాద్, తిరుపతి రైల్వే స్టేషన్లను వరల్డ్ స్టేషన్లగా మారుస్తామన్నారు కాని ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu. I am not allowing. This is the problem with you every time. మామూలుగా ఏవో రెండు మాటలు చెప్పాలనుకున్నారు. చెప్పారు అయిపోయింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇది సీరియస్ ఇష్యూ కదా.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రాన్ని డిస్-ఎలౌ చేశారు.

MR. CHAIRMAN: Dr. K. Nageshwar Garu you know very well. అందువల్లనే మీరు నాలుగు మాటలు చెప్పారు. ఇది సెంట్రల్ సబ్జెక్ట్. We can't discuss on this subject.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మన రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు చర్చించకపోతే ఎలా?

MR. CHAIRMAN: Maheedher Reddy Garu. You are dealing with Metro Rail Project……

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు ఎం.ఎం.టి.ఎస్ రెండవ దశకు సంబంధించి యాక్సెప్ట్ చేయడం జరిగింది. నిధుల కేటాయింపు కూడా జరిగింది.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, MMTS కు రు.25కోట్లు మాత్రమే ఇచ్చారు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) ః అధ్యక్షా, రు.25కోట్లు బడ్జెట్‌లో ప్రొవిజన్ చూపించడం జరిగింది. అంతేకాని, రు.25కోట్లతో ఆపుతామని కాదు. ఆరోజుకు రైల్వే బడ్జెట్ కంప్లీట్ కాలేదు కాబట్టి, రైల్వే బడ్జెట్ కంప్లీట్ అయిన వెంటనే ఎన్ని నిధులు అవసరమవుతాయో అంత మొత్తాన్ని కేటాయించడానికి, వెనువెంటనే టేకప్ చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. దీనికీ, బడ్జెట్‌లో కేటాయింపులకు ఎలాంటి సంబంధం లేదు. రైల్వే బడ్జెట్ కన్నా మన బడ్జెట్ ముందుగా వచ్చింది కాబట్టి సాధారణ కేటాయింపులు చేయడం జరిగింది. దయచేసి సభ్యులు దీనిని గమనించాలని కోరుతున్నాను. దీనిని కచ్చితంగా టేకప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, బడ్జెట్ ఇంకా ఆమోదించలేదు కాబట్టి ఎం.ఎం.టి.ఎస్. రెండవ దశకు కనీసం రు.200కోట్లు కేటాయించమనండి.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, రు.200కోట్లే కాదు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 2/3rd షేర్‌కు ఎంత అవసరం పడుతుందో అంత ధనం కేటాయించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిధులు ఎంత మేరకు అవసరమో అంత మేరకు రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా విడుదల చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఈ హామీ ప్రకారం బడ్జెట్‌లో కేటాయింపులను సవరించమనండి. మాకు అది చాలు. ఈ ఒక్క హామీనీ బడ్జెట్ స్పీచ్‌లో పెట్టమనండి.

MR. CHAIRMAN: Now, I am going to Question Hour. Question No. 6210.

**శివసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం**

ప్రశ్న నెం. 6210 (111)

సర్వశ్రీ పట్నం నరేందర్ రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, గంగాధర్ గౌడ్ ఊల్లోళ్ల ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రంగారెడ్డి జిల్లాలోని యాలాల మండలంలో 2005లో నాబార్డు XII వ దశ క్రింద మంజూరు చేసిన శివ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదన్న విషయం వాస్తవమేనా ;

ఆ)అంచనాలు కూడా రూ. 4.96 కోట్ల నుండి రూ. 7.00 కోట్లకు పెరిగిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఈ) నిర్ణయించిన కాలపరిమితిలోపు ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖామంత్రిగారు ః ( శ్రీ టి.జి. వెంకటేష్ )**

అ) అవునండీ. మిగులు భూములు, సాగునీటి కాలువ పరిధిలోకి వస్తున్న భూములు కలిగివున్న గ్రామస్తులకు నష్టపరిహారాన్ని ఇవ్వక పోవడంవల్ల వారు పనిని కొనసాగించడానికి అనుమతించడం లేదు.

ఆ) అవునండీ. అంచనా రూ.4.96 కోట్ల నుండి రూ.9.07 కోట్లకు పెరిగింది.

ఇ) స్థల పరిస్థితులు, ఇరుకుదారి, అడ్డుకట్టకు సంబంధించిన డిజైన్లను సవరించడం, భూమి సేకరణ వ్యయంలో పెరుగుదల కారణంగా అంచనా మొత్తం పెరిగింది.

ఈ) ఇరుకుదారి మినహా అడ్డుకట్టతోపాటు రిజర్వాయరు గట్టును నిర్మించడమయింది. చీఫ్ ఇంజనీర్ల కమిటీ రు.907.10లక్షల మొత్తానికి సవరించిన అంచనాను సిఫారసు చేయడం జరిగింది. సవరించిన పరిపాలక మంజూరు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. పరిపాలక మంజూరు సవరణ, భూమి సేకరణను పూర్తిచేసే విషయాన్ని వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టడమవుతున్నది. ఈ ప్రాజెక్టు ఒక సంవత్సరంలోపల పూర్తి కాగలదని ఆశించడమయింది.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా యాలాల మండలంలో శివసాగర్ ప్రాజెక్టుకు నాబార్డు నిధుల క్రింద 2005వ సంవత్సరంలో రు.5కోట్లు కేటాయించడానికి ప్రభుత్వం అనుమతించింది. 2006వ సంవత్సరంలో పనులను ప్రారంభించడానికి 2080 ఎకరాల భూమిని సేకరించడానికి రూ.230కోట్లను ఆర్.డి.ఓ గారి దగ్గర డిపాజిట్ చేయడం జరిగింది. కేవలం రు.60లక్షలు ఇంకా అదనంగా కావలసి వచ్చి డిపాజిట్ చేయకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆరు సంవత్సరాలు అలస్యమైంది. ఈ రు.60లక్షల గురించి రు.4.95కోట్లుగా ఉన్న అంచనా వ్యయం రు.9.07 కోట్లకు పెరిగింది. దీనికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వమా? అధికారులా? మంత్రి గారా? అనే దాని మీద సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా, మూడవ ప్రశ్నకు మంత్రి గారు సరిగా సమాధానం చెప్పడం లేదు. ఈ పనుల కోసం ఇప్పటికైనా నిధులు మంజూరయ్యాయా? మంజూరైతే ఎప్పటిలోపు ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తారో మంత్రి గారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జి. వెంకటేష్ ( కర్నూలు ) ః అధ్యక్షా, ప్రాజెక్ట్ కట్టడానికి ఆలస్యమైంది. భూ సేకరణకు ఒక ఎకరం భూమికి రు.30వేలుగా అంచనా వేస్తే, అది ఇప్పుడు షుమారుగా రు.90వేల నుంచి రు.1లక్ష వరకు

అయింది. దానికి సంబంధించిన వివరాలన్నింటినీ తీసుకోవడం, ఫాలో అప్ చేయడం కూడా జరిగింది. తాజా సమాచారం ప్రకారం.. మేము పంపించిన రివైజ్డ్ ప్రొపోజల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదం తెలిపింది. ఏ సమయంలోనైనా అంటే రెండు, మూడు రోజులలో జీ.వోను జారీ చేయడం జరుగుతుంది కాబట్టి గౌరవ సభ్యులు ఆ జీ.వో కాపీని కూడా తీసుకోవచ్చు. Project lined up now, as of now there is no problem. భూసేకరణకు కూడా అక్కడున్న రైతులు ఒప్పుకున్నారు. బ్యాలెన్స్‌గా సేకరించవలసిన దాదాపు 13 ఎకరాల నుండి 40 ఎకరాల వరకు మాత్రమే డబ్బులు చెల్లించవలసి ఉంది. వాటికి కూడా డబ్బును చెల్లించడం జరుగుతుంది. Project is under progress. ఈ ప్రాజెక్ట్ వరకు కాంట్రాక్టర్ కూడా తన సహకారాన్ని అందిస్తున్నాడు.

ల్యాండ్ సెలెక్షన్‌కు, ఎస్టిమేట్‌కు, యాక్చ్యువల్‌గా ప్రాజెక్ట్ కట్టేటప్పుడు lot of difference ఉంటుంది. భూమి లోపల సీపేజ్ వాటర్ ఏమైనా ఉన్నా, సాయిల్ డిఫరెన్స్ ఉన్నా, ప్రాజెక్ట్ డిజైన్ మారిపోతూ వస్తుంది. అందులో భాగంగానే ఇక్కడ డిజైన్ మార్పు చేయడం జరిగింది. ఆలస్యానికి ఇంకా కొన్ని కారణాలు కూడా ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌లో ప్రొఫెషనల్ వే విధానాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. సభ్యులు ఆశించిన విధంగా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం కాకుండా ప్రొఫెషనల్ వే విధానంలో ముందుకు వెళ్లతామని హామీ ఇస్తున్నాను.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి : అధ్యక్షా, డిజైనంతా తయారైన తరువాతనే ఏ ప్రాజెక్ట్‌కైనా ఎస్టిమేషన్ తయారు చేస్తారు. మధ్యలో డిజైన్ ఎలా మారుస్తారో మంత్రి గారే సమాధానం చెప్పాలి. అదే విధంగా, రంగారెడ్డి జిల్లాలో శివ సాగర్, జుంటుపల్లి అనే రెండు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు మాత్రమే ఉన్నాయి. జలయజ్ఞం క్రింద రాష్టంలో వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములను అమ్మి ఇతర జిల్లాలకు ఖర్చు పెడుతున్నారు కాని రంగారెడ్డి జిల్లాలో ఉన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులను మాత్రం ఇవ్వడం లేదనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా, ఈ రు.60లక్షలను ఆర్.డి.వో గారి దగ్గర ఎప్పుడు డిపాజిట్ చేస్తారు? ఈ పనులను ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పటిలోపు పూర్తి చేస్తారనే దాని మీద కూడా సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఈ ఒక్క ప్రాజెక్టే కాకుండా, రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెకులన్నీ పెండింగ్‌లో ఉంటున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఫైళ్లు క్రింద నుండి పైకి, పైనుండి క్రిందకు తిరుగుతున్నాయి తప్ప పనులు జరగడం లేదు. లేనిపోని క్వొరీలు వేసి ఏదో విధంగా క్రిందకు నెట్టడమే కాని ఫైల్స్ మాత్రం జరగవలసిన రీతిలో ఆమోదం పొందడం లేదనే విషయం వాస్తవం. ఈ విధంగా ఎన్నో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ఆగిపోయాయి.

మిస్టర్ ఛైర్మన్ ః కృష్ణారెడ్డి గారూ.. మీరు జిల్లా రెవ్యూ మీటింగ్స్‌లో కూడా ఉంటారు. అప్పుడు మీరు జిల్లా కలెక్టర్‌ను అడగాలి.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి ః అధ్యక్షా, రెవ్యూ మీటింగ్స్ పెడితే కదా. ఒకవేళ పెట్టినా, కలెక్టర్ గారిని అడిగినా, మంత్రి గారు చేయాలని ఉద్దేశంతో ఉన్నా, అధికారులు మాత్రం లేనిపోని క్వొరీలు వేసి పెండింగ్‌లో పెడుతున్నారు. ఈ ఒక్క ప్రాజెక్టే కాదు. అలా, ఎన్నో ప్రాజెక్టులు ఉన్నాయి.

శ్రీ టి.జి. వెంకటేష్ ః అధ్యక్షా, మామూలుగా ఎం.ఎల్.ఏలు కాని, ఎం.ఎల్.సీలు కాని, మంత్రులు కాని ప్రజల నుండి వచ్చిన వాళ్లం కాబట్టి మేమెప్పుడూ పని చేయాలనే ఉద్దేశంతోనే ముందుకు వెళుతుంటాం. కాని, ప్రభుత్వ ఉద్యోగస్థులు ప్రొఫెనషల్ వేలో రీజన్స్, ఇంకా తదితర వివరాలు అడుగుతుంటారు కాబట్టి కొద్దిగా ఆలస్యం కావడానికి అవకాశాలు ఉన్నాయి. గత 20 సంవత్సరాలుగా చూస్తే, మైనర్ ఇరిగేషన్ విషయంలో బడ్జెట్ కేటాయింపులు వేయి శాతం మేరకు పెరిగాయి. అప్పటి బడ్జెట్ కేటాయింపుల కంటే ఇప్పటి బడ్జెట్‌లో కేటాయింపులు విపరీతంగా పెరిగిపోయాయి. మైనర్ ఇరిగేషన్ శాఖలో చాలా ఖాళీలు భర్తీ కాకుండా ఉండడం వల్ల ఉద్యోగుల కొరత చాలా ఉంది. దాదాపు 1000 మంది ఇంజనీర్లను క్రొత్తగా నియామకం చేసే దిశలో మన ముఖ్యమంత్రి శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు క్లియరెన్స్ ఇచ్చారు. వాళ్లను అపాయింట్ చేసిన వెంటనే.. Immediately we can’t take advantage from them. ఎందుకంటే, క్రొత్తగా వాళ్లు ఉద్యోగంలోకి వచ్చి ఉంటారు కాబట్టి సబ్జెక్ట్ మీద అంత అవగాహన ఉండదు కాబట్టి పదవీ విరమణ చేసిన వాళ్లను కూడా అవుట్‌సోర్సింగ్‌లో పారలెల్ గా తీసుకునేదానికి ప్రతిపాదనలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దాని మీద వారు చేద్దామనే రీతిలో స్పందించారు.

ఇక, పెద్దలు గౌరవ సభ్యులు అడిగినట్లు.. ప్రాజెక్ట్ ఎస్టిమేట్‌కు, రివైజ్డ్ ఎస్టిమేట్‌కు ఎందుకు మార్పు వచ్చిందనే దాని మీద సమాధానంలో కూడా చెప్పడం జరిగింది. మరల తెలియజేస్తున్నాను. ప్రాజెక్ట్ ఎస్టిమేట్ చేసి శాంక్షన్ చేసుకుంటుంటారు. కాంట్రాక్టరుకు మనం ఎక్కువ ఏమీ చెల్లించడం లేదు. Whatever tender rates are existing we are paying same tender rates కాని, డిజైన్ ఎక్కడైతే మారుతుందో మారిన డిజైన్ ప్రకారం రేట్లు సవరించడం జరుగుతోంది. కాబట్టి, కాంట్రాక్టర్ రేటు పెంచలేదు. భూ సేకరణకు మాత్రం ఎస్టిమేట్ కన్నా ఎకరానికి రూ.30వేలు పెరగడం జరిగింది. భూమిని త్రవ్విన తరువాత కొన్ని చోట్ల సీపేజ్ ఉంటుంది. మరికొన్ని చోట్ల సాయిల్ కండిషన్ డిఫరెంట్‌గా ఉంటుంది. అటువంటి సమయాల్లో డిజైన్లను మార్చవలసి వస్తుంది. కావాలంటే కొన్ని చెరువులను ఉదాహరణగా తెలియజేస్తాను. కొన్ని ట్యాంకులను కట్టిన తరువాత కూడా నాలుగైదు సార్లు మరమ్మతులు చేయవలసి

వచ్చినందున ఇంకా అదనంగా ఖర్చు పెట్టడం, ఎస్టిమేట్ కాస్ట్ రెండు, మూడు రెట్లకు పెరగడం జరిగినా, still we are not able to use some of the tanks. అవి ఈ విధంగా ఉన్నాయి.

అలాగే, జీ.వో జారీ చేస్తున్నాం కాబట్టి నూటికి నూరు శాతం సంవత్సరం లోపునే ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో మనకు ఇప్పుడు 65వేల వరకు ట్యాంకులున్నాయి. ఇంజనీర్లు వస్తుంటారు, పోతుంటారు. ఆ ప్రాంతంలో ఉండే గౌరవ సభ్యులకు ఆ చెరువుల గురించి అవగాహన ఉన్న విధంగా అక్కడ పనిచేసే ఇంజనీర్లకు ఉండదు. సభ్యులు దీనిలో కొంత ఇన్‌వాల్వు అయి, మా దగ్గరకు వచ్చినప్పుడు మాతో ప్రొపోజల్ స్పీడ్ అప్ చేసే దానికి సహకరించాలని కోరుతున్నాను. అలాగే, గౌరవ సభ్యులు స్పీడ్ అప్ చేయమని, అధికారులతో ఇబ్బందులు వస్తున్నాయని చెబుతున్నారు. అటవీశాఖ అధికారులతో మీటింగ్ పెట్టినా ఒక విషయంలో క్లియరెన్స్ వచ్చినా, మరొకటి పెండింగ్‌లో ఉండడమనేటటువంటిది జరుగుతోంది. ప్రాజెక్ట్‌లు క్రొత్తవి కట్టడానికి డబ్బు కొరత లేదని సభ్యులకు మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ కోసం ఎంత డబ్బు కావాలంటే అంత ఇవ్వడానికి మన ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు.

*ఉ.10.20*

కాబట్టి ప్రాజెక్టులు తీసుకురండి, ప్రొఫెషనల్ పరంగా కొద్దిగా కొరత ఉంది కాబట్టి ఎక్కడయినా ప్రాజెక్టుల విషయంలో డిలే ఉంటే, నేను కూడా స్వయంగా ఇన్‌వాల్వ్ అయి, వాటిని కొద్దిగా స్పీడప్ చేసి ముందుకు తీసుకు వెళతామని తెలియచేస్తున్నాను. అలాగే చెరువులకు సంబంధించి, ఉదాహరణకు మదనపల్లిలో, బి.కొత్తకోట అనే ఊరు ఉంది. మా అమ్మమ్మగారి ఊరు అది. చెరువులో బాగా నీరు ఉండి ఊర్లలో బావులు నిండుగా ఉండేవి. పంటలకు సరిపోను నీరు వచ్చేది, తాగడానికి నీరు ఉండేది, పశుగ్రాసం కూడా బాగా వచ్చేది. అటువంటి పెద్ద చెరువులో కొంత స్థలం బస్‌స్టాండ్‌గా కన్వర్టు అయిపోయింది. కొంత భూమిలో నీరు ఇంకడం లేదు. డైనేజీ లీకు అయిపోయింది. అక్కడ సభ్యులు ఎవరూ కూడా చెరువు బ్లాక్ అయిందని నాదగ్గరకు రాలేదు. నాకు ఆ చెరువులు, ట్యాంకుల విలువ తెలుసు కాబట్టి, వెంటనే దాని వెంటబడి నేనే దానికి సుమారు ఒక కోటి రూపాయలు ఇచ్చి, డ్రైనేజీ అంతా కూడా క్లీన్ చేయమని ప్రోత్సహించాము. ఆ ప్రాంతంలో పుట్టిన ప్రతి సభ్యునికి ఆ ట్యాంకుల చరిత్ర తెలుసు. కాబట్టి సభ్యులు చెరువులు, ట్యాంకుల విషయంలో కొద్దిగా ప్రాముఖ్యత ఇచ్చి, మీరు మాదగ్గరకు వస్తే, ఏ టైంలో ఐనా లంచ్ టైంలో వస్తే భోజనం పెట్టి, మీతో కూర్చుని, టైం స్పెండు చేసి we will solve the problem. Thank you very much.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఒక్క సలహా.

MR CHAIRMAN: I am going to the next question. Mr Mohammad Jani, please put your question.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! జిల్లాల వారీగా రెవ్యూ మీటింగు ఒకటి పెట్టండి. మీకు పుణ్యం దక్కుతుంది. ఎందుకంటే ...

శ్రీ టి.జి.వెంకటేశ్: అధ్యక్షా! చాలా జిల్లాలల్లో రెవ్యూ మీటింగులు పెట్టాము, కానీ ఆ రెవ్యూ మీటింగులలో నేను అబ్జర్వు చేసింది ఏమిటంటే, ఒక విషయాన్ని, సార్ట్ అవుట్ చేయాలని మీటింగు పెడితే అక్కడకు వచ్చిన ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు అంటే నేనెవరినీ తప్పు పట్టడం లేదు, దానిని ఒక ఇస్యూ చేయాలని, ఒకే సబ్జెక్టును తీసుకొని, గంట సేపు ఆ సబ్జెక్టును లాగుతూనే ఉంటారు. నా టైం అంతా కూడా రెవ్యూలో అయిపోతుంది. ఎవరో ఒకరు మీటింగును అల్లరిపాలు చేయడం తప్ప, దాని నుంచి ఏమీ బెనిఫిట్ ఉండటం లేదు. అందుకని నేను సభ్యులను కోరేది ఏమిటంటే, ఏ సబ్జెక్టు అయినా సరే మా దగ్గరకు రండి, గంట సేపు, రెండు గంటలు ఐనా సరే మీతో కూర్చుంటాను. I will sort out the issue. I have stated that I will sort out your problem in the District Review Meetings అని నేననుకుంటాను. నేను చేసేదేమయినా ఉంటే చేస్తాను. I don't have any objection.

MR CHAIRMAN: Mr Mohammad Jani, please put your question.

ప్రశ్న నెం.6040(112)

శ్రీ మహమ్మద్ జానీ, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

ఎ. విశాఖపట్టణంలోని 'హజరత్ ఆలియా' కు చెందిన మొత్తం భూ విస్తీర్ణం వివరాలు; వక్ఫ్ బోర్డు స్వాధీనంలో ఉన్న సదరు భూమి విస్తీర్ణం వివరాలేమిటి ;

బి. దర్గాకు చెందిన ఆ భూమి పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఆక్రమణకు గురి అయిందన్న విషయం వాస్తవమేనా;

సి. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

<u>సమాధానం</u>

## గౌరవనీయ అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి
## (శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లా)

ఎ. విశాఖపట్టణం జిల్లాలో 'హజరత్ ఆలియా' కు చెందిన భూమి మొత్తం విస్తీర్ణం 5385.31 ఎకరాలు. ఆ భూమిలో 95.00 ఎకరాలు మాత్రమే వక్ఫ్ బోర్డు స్వాధీనంలో ఉన్నది.

బి. అవునండీ.

సి. అన్యాయాక్రమణదారులను ఖాళీ చేయించడం కోసం 1995, వక్ఫ్ చట్టంలోని 54(1) విభాగం క్రింద నోటీసులు జారీ చేయడమయింది.

శ్రీ మహ్మద్ జాని: అధ్యక్షా! నాకున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం, సుమారు 5385 ఎకరాలకు గాను ఎన్.టి.పి.సి సింహాద్రికి, హిందూజా పవర్ ప్లాంట్‌లకు కలిపి 2800 ఎకరాలు ఇచ్చారు. మిగతా భూమి ఎక్కడ ఉంది. ఎవరి దగ్గర ఉంది.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! اس میں پہلے تو میں institution کا یہاں جو نام لیا گیا ہے، اس کو صحیح کرنا چاہوں گا۔

SRI SYED ALTAF HYDER RAZVI: Mr. Chairman Sir, actually, in Q.No.6040 (112) (a) by mistake it has been mentioned as "Hazarat Aullya" but, it is "Hazarat Ishaq Madani Aullya." Sir, being Wakf Board Member it is also known to me that only Ac. 95 is left with the Wakf Board out of Ac. 5,385.31. Therefore, such a huge extent of Ac.95 Minister is saying that it is under the possession of the Wakf Board and also stated that Under Wakf Act 54 (1) notices have been issued in the matter. Right now, Hon'ble Member Mohammad Jani Sab has said that NTCP and Hinduja were allotted lands out of this particular Dagra to an extent of Ac.1,122. Sir through you I would like to ask the Hon'ble Minister that whether any proper norms were followed while allotting the subject land to the Companies. Another point is if the allotment is made by reducing the land value by not following the norms and the benefits have been passed to the Companies on such a prime land. I am asking the Minister that when did the project will be started and why the project has not been completed till now ?

صاحب! مکمل نہ ہونے کی صورت میں ان زمینات کو ان کمپنیوں سے آپ کب واپس لیں گے؟ ان کا registration ہو گیا ہے، اس registration کو cancel کرنا پڑے گا، اور جو registration amount ہے، اس کو forfeit کرنا چاہئے۔ 1992ء میں اس پروجیکٹ کا اعلان ہوا۔ اس کے بعد یہ زمین 50,000 روپئے فی ایکڑ کے حساب سے دے دی گئی۔ اس کے بعد کانگریس حکومت نے آکشن نہ کرتے ہوئے allotment کر دیا۔

The Wakf Central Act says that it is a Wakf Land if need to be allotted or acquired under proper acquisition procedure as to be followed and the land should be auctioned openly and it cannot be simply allotted at peanuts value. The said land was sold to i.e. Rs.2,20,000/- per acre which is well below the market value. At that time the market land value was Rs.40, 00,000/- per acre. Here my question is that the land was taken on a specific purpose from the Government at a very subsidiary rate. For the past twenty years i.e. 1992-2012 the project was not yet started and it was not completed. What are the measures the Government is taking and the Government should immediately cancel those Registrations and forfeit their amount. Please, give me a specific answer when the Government is going to complete the entire project.

10.30AM

جناب سید محمد احمد اللہ (Sri Syed Mohd.Ahmedullah): صاحب! ہمارے محمد جانی صاحب نے زمین کے بارے میں سوال کیا۔ 5385 ایکڑ میں سے 836 ایکڑ، 96 سینٹس NTPC کو دئے گئے ہیں اور 1122 ایکڑ، 30 سینٹس ہندوجا کو دئے گئے ہیں، اور اے پی جینکو کو 452 ایکڑ، 80 سینٹس دئے گئے ہیں۔ 371 ایکڑ، 12 سینٹس حکومت نے land acquisition کر کے ان کو hand over کیا ہے۔ جینکو کے قبضہ میں additional 81 acres, 40 cents زمین unauthorized occupation میں ہے۔ 1992ء میں تلگودیشم حکومت نے allotment کیا تھا۔ ہمارے الطاف صاحب پوچھ رہے ہیں کہ کس rate پر allotment کیا گیا ہے؟ میں بتانا چاہتا ہوں کہ G.O.Ms.No.711/99 کے تحت تلگودیشم والوں نے Rs.2.25 lakhs کے حساب سے ہندوجا والوں کو الاٹ کیا تھا۔ لیکن ہماری کانگریس حکومت آنے کے بعد ہم نے 2008ء میں ریونیو ڈپارٹمنٹ والوں کو بٹھا کر پورے کیسوں کو withdraw کیا اور تقریباً پانچ ہزار ایکڑ وقف بورڈ کی زمین declare کر کے ہمارے occupation میں لے لیا۔

جناب سید محمد احمداللہ (Sri Syed Mohd.Ahmedullah): میرے خیال سے وہاں پر کوئی criminal case زیر التواء میں ہے۔ اس کیس کی اطلاع آنے کے بعد ہی میں کچھ بتاؤں گا۔ ہائی کورٹ میں جو اسٹے ہے،اس کے vacate ہونے کے بعد ہی ہم کوئی قطعی فیصلہ کریں گے ۔ کورٹ کو مناسب عزت دینا ہمارا فرض ہے۔ ہائی کورٹ کا فیصلہ آنے کے بعد ہی ہم جرم کرنے والوں کے خلاف کوئی action لے سکتے ہیں۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): نہیں صاحب! یہ تو وہ زمین ہے جس کو حکومت نے پاور پراجیکٹ کے لئے الاٹ کیا ہے۔ لیکن آج ریاست میں power shortage ہونے کے باوجود بھی ریاست کے لئے پاور نہیں آیا۔ اگر ہمیں پاور حاصل ہوتا تو ہمارا کچھ فائدہ ہوتا۔ جب پروجیکٹ ہی نہیں آیا تو ہماری زمین ان کے قبضہ میں رہنے سے کیا فائدہ؟ ان لوگوں نے صرف پچیس ہزار میں۔۔۔

جناب سید محمد احمداللہ (Sri Syed Mohd.Ahmedullah): نہیں نہیں۔ وہاں پر کام چل رہا ہے۔۔۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! آپ ایک بار inspection کروائیے۔ وہاں پر کچھ بھی کام نہیں چل رہا ہے۔

శ్రీ మహ్మద్ జాని ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, హజరత్ ఆలియాకు సంబంధించిన భూమిలో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో లేదు కనుక ప్రభుత్వం నోటీసు ఇచ్చి, ఆ భూమిని వెనక్కు తీసుకోవచ్చు.

శ్రీ దాడి వీరభద్ర రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, వక్ఫ్ బోర్డు భూమిని కేవలం రూ. 2,25,000/-ల నామమాత్రపు రేటుకు హిందూజా కంపెనీకి ఇవ్వడం జరిగింది. వారు ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ని రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికే ఇవ్వాలని ప్రభుత్వం వారితో ఒప్పందం చేసుకోవడం కూడా జరిగింది. అయినా ఈ రోజు వరకు ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు. అక్కడ ఉన్న రైతుల భూములను కూడా హిందూజా వారు ఆక్రమించుకోవడమేగాక, రాష్ట్ర ప్రయోజనాలను కూడా ప్రక్కకు పెట్టి, ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా మేము ఇవ్వము, మర్చెంటు పవర్ క్రింద మార్చుకొని దేశంలో ఎక్కడైనా అమ్ముకుంటామని ప్రతిపాదనలు పంపించారు. అయితే రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరని పరిస్థితిలో తగ్గింపు ధరకు భూమిని ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? దీనిని వెంటనే రద్దు చేయాలి కదా? ఒప్పందం ప్రకారం ప్రాజెక్టుని మొదలు పెట్టలేదు కనుక వెంటనే భూమి బదలాయింపును రద్దు చేయాలి. అదేవిధంగా MOU ప్రకారం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేక పోతే వెంటనే రద్దు అయినా చేయాలి, లేకపోతే ప్రస్తుత మార్కెట్ రేటును అయినా కట్టమనండి.

SRI SYED AMINUL HASAN JAFRI: Chairman Sir.

MR. CHAIRMAN: I am not allow you Mr. Sri Syed Aminul Hasan Jafri.

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లా : అధ్యక్షా, ఈ అగ్రిమెంటు మా శాఖకు సంబంధించినది కాదు, అది ఎనర్జీ డిపార్టుమెంట్‌కు సంబంధించినది కనుక వారు సమాధానం చెబుతారు. వక్ఫ్ బోర్డు గురించి అయితే, 1990 సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం స్థలం ఇవ్వడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇక రద్దు విషయానికి వస్తే హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. హైకోర్టులో స్టే క్లియర్ అయిన తరువాత మాత్రమే మనము ఏమైనా చేయగలము. అంతవరకు ఏమి చేయలేము.

**ANNOUNCEMENT**

MR.CHAIRMAN:

I would like to bring to the notice of the House that the Committee on Rules, Rajasthan Legislative Assembly, Sri Deependra Singh Shekahwat, Hon'ble Speaker, along with three other MLAs i.e. Sri Ganga Jal Meel, Smt. Prameela Deeksith and Sri Ashok Picha were arrived on Study Tour to Andhra Pradesh and they are also very much interested to witness the proceedings of the Legislative Council i.e. Elders House. Right now, they are in the V.I.P. Gallery. The Hon'ble Speaker, Rajasthan Legislative Assembly has got great enthusiasm and strong desire to observe the proceedings of the Elders House. He has already told me to visit A.P. Legislature in the Month of September 2011 itself. He had also hosted all India Speakers' Conference in Jaipur. We were there for four days and the Hon'ble Speaker took each and very care and evinced interest while attending the Speakers' Conference from different States across the Country.

Anyhow, today the Question Hour is being very nicely and smoothly going on. We are conducting the Business of the House very sincerely and seriously. Every Member is co-operating with the Chair today. Moreover, the Sister Committee on Rules also witnessing the proceedings of the Elders House. We are very much thankful to the Hon'ble Speaker, Rejasthan Legislative Assembly and also Sri Ganga Jal Meel, Smt. Prameela Deeksith and Sri Ashok Picha.

Immediately, after completion of the Question Hour we will interact with the Sister Committee on Rules, Rajasthan Legislative Assembly, in the New Committee Hall of the A.P. Legislative Council.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఇది విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రాపర్టీ. ఎనర్జీ డిపార్ట్‌మెంటుకు సంబంధం లేదు. అది వక్ఫ్‌బోర్డు ఆస్తి. ఆ ఆస్తికి యజమానులు మీరే అయినపుడు, మీ తాలూకు స్థలాన్ని ఇతర ప్రయోజనాల కోసం అగ్రిమెంట్‌ను వయోలేట్ చేసినపుడు భూమి ఎందుకు ఇవ్వాలని అడిగే అధికారం మీకు ఉంది, ఆ స్థలాన్ని వక్ఫ్ బోర్డుకు తిరిగి ఇవ్వండని అడిగే అధికారం మీకు ఉంది. అది తప్పనిసరిగా మీరు క్లెయిమ్ చేయాలి, క్లెయిమ్ చేయకపోతే ఎలా? అగ్రిమెంట్స్ వయెలేట్ అయినప్పుడు ఆ మ్యాటర్‌ని రెజ్యూమ్ చేసుకోండి. ఆ హామీ కావాలి.

మిస్టర్ ఛైర్మన్ ః ఆ విషయాన్ని పరిశీలిస్తామన్నారు. It is a good suggestion given before the House.

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లా ః అధ్యక్షా, శ్రీ దాడి వీరభద్ర రావు గారు మంచి ఆలోచన చెప్పారు. అగ్రిమెంటులో కండిషన్స్ ఏమున్నాయో చూసిన తరువాత వారితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఆలోచిస్తాము. దాడి వీరభద్ర రావు గారు మంచి సలహా చెప్పినందుకు ధన్యవాదాలు.

MR. CHAIRMAN: Mr. Dadi Veerabhadra Rao, the Minister for Minorities said that he will have a meeting with the Officials concerned.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, వక్ఫ్ బోర్డు స్థలం విషయంలో వయొలేట్ జరిగింది, వక్ఫ్ బోర్డు ప్రాపర్టీస్‌ని దయచేసి కాపాడండి. ఏ పరిస్థితుల్లో అగ్రిమెంటు ఇచ్చారు? ఒకవేళ వయొలేషన్ జరిగి ఉంటే మేము తిరిగి తీసుకుంటామని, అగ్రిమెంటు క్యాన్సల్ చేయబోతున్నామని వక్ఫ్ బోర్డు నుండి ఒక లేఖ వ్రాయండి

శ్రీ మహ్మద్ జాని ః అధ్యక్షా, ఈ వక్ఫ్ బోర్డు స్థలాన్ని గవర్నమెంటు తీసుకొని, గవర్నమెంట్ అగ్రిమెంట్ చేసుకుంది, వక్ఫ్ బోర్డు అగ్రిమెంట్ చేసుకోలేదు. కాబట్టి, గవర్నమెంటు ఆ పని చేయాలి.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, వక్ఫ్ బోర్డు వారు గవర్నమెంటుకు ఇచ్చారు. గవర్నమెంట్‌కు కొన్ని అగ్రిమెంట్స్‌తో ఇచ్చారండి. ఆ అగ్రిమెంట్స్ వయెలేట్ అయినప్పుడు, తిరిగి ప్రాపర్టీస్ తీసుకోవాల్సిన బాధ్యత వక్స్ బోర్డుకు లేదా?

10.40am

ఇది ప్రజు తాలూకు డబ్బు కాదు, ఈ ఆస్తి వక్ఫ్ బోర్డుది , రెవెన్యూ డిపార్టుమెంటుది కాదు. ఇక్కడ ఉల్లంఘనలు జరుగుతున్నాయి . రాష్ట్ర ప్రయోజనాలైనా వుండాలి లేదా వక్ఫ్‌బోర్డు ప్రయోజనాలైనా వుండాలి. ఈ రెండు ప్రయోజనాలు లేకుండా ఒక ప్రైవేటు వ్యక్తి తాలూకు ఇంట్రెస్ట్ కోసం వక్ఫ్‌బోర్డు గానీ, ప్రభుత్వం గానీ పని చేయవలసిన అవసరం ఏముంది?

శ్రీ మహ్మద్ జానీ ( అసెంబ్లీ ) ః సార్, వక్ఫ్‌బోర్డు ల్యాండ్‌ను ఆ ప్రభుత్వం తీసుకుంది. 35శాతం రైతులకు ఇచ్చింది, మరో 35 శాతం వక్ఫ్‌బోర్డుకు దానం ఇచ్చింది. Previous government is responsible for this, not the Wakf Board.

శ్రీ దాడి వీరభద్రరావ ( స్థానిక సంస్థలు ) ః ఆ గవర్నమెంటని, ఈ గవర్నమెంటని కాదు. Government is a continuous institution. Every time we cannot discriminate saying that government or this government. రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టే పరిస్థితి రావడానికి వీలులేదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి లేదా వక్ఫ్‌బోర్డు ఆస్తులను resume/retain చేయాలి. మీ ఆస్తులను మీరు కాపాడుకోండి. దాని మీద మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I gave a direction that the Minister shall have a meeting with the concerned officers and examine those points raised on the floor of the House. I will also fix a date for the meeting.

Question No.113 postponed at the request of the Member. Answer also has not been received. Please get the answer immediately. Now Question No.115.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు

ప్రశ్న నెం.6056 (115)

సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, బోడకుంటి వెంకటేశ్వర్లు, కె.వి.వి. సత్య నారాయణ రాజు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆగస్టు 2010 లో జరిగిన ఆందోళన సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులతో వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు ఒప్పందం అమలు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) ః

అ) లేదండీ. అయితే పంచాయతీ రాజ్ & గ్రామీణ ఉపాధి కల్పన కమీషనరు చర్చించి కొన్ని డిమాండ్లను అమలు చేయడానికి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నారు.

ఆ) పంచాయతీ రాజ్ & గ్రామీణ ఉపాధి కల్పన కమీషనరు జిల్లా పంచాయతీ అధికారులతో ఈ విషయాన్ని చర్చించి, నియమాలకు అనుగుణంగా అమలు చేయదగ్గ డిమాండ్లను అమలు చేయడం కోసం ఉత్తరువులను జారీ చేశారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ – అసలు ఒప్పందమే జరగలేదని చెప్పడం చాలా అన్యాయం .

శ్రీ కె. జానారెడ్డి ( నాగార్జునసాగర్ ) ః సరిగా అర్థం చేసుకోమని కోరుతున్నాను. మీరడిగిన ప్రశ్న ఏమంటే – గ్రామ పంచాయతీ కార్మికులతో వారి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకున్నదా? అని అడిగారు. ప్రభుత్వం ఒప్పందం చేసుకోలేదని చెప్పాను. ఇది వాస్తవం . కమీషనర్ మాత్రమే ఆ సమస్యలపై చర్చించి ఒక ఒప్పందానికి వచ్చి ప్రభుత్వానికి నివేదించారని చెప్పాను. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది కాదు.

శ్రీ యం.వి.యస్.శర్మః కమీషనర్ గవర్నమెంటో కాదో చెప్పమనండి సార్.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః కమీషనర్‌తో ఒప్పందం చేసుకుంటే అసలు ప్రభుత్వానికే సంబంధం లేదంటే ఎలా? 2010లో బొత్సా సత్యనారాయణగారు పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా వున్నారు. 9-9-2010 నాడు వారి సమక్షంలో ఒక ఒప్పందం జరిగింది. అయితే తర్వాత వారు మంత్రి పదవి నుంచి దిగిపోతే కొత్తగా జానారెడ్డిగారు ఆ శాఖ మంత్రిగా వచ్చారు. పోయినసారి శాసనమండలిలో ఈ విషయాలపై చర్చ కూడా వచ్చింది. ఆయన ఎందుకు ఒప్పందం చేసుకున్నారో నాకు అర్థం కావడం లేదని జానారెడ్డిగారు అన్నారు. జానారెడ్డి గారి సమక్షంలో నేను, మా రంగారెడ్డిగారు, వారి కమీషనర్, వాళ్ల అధికారులందరూ ఒక ఐదు గంటలు కూర్చుని చర్చించిన పిదప అనేక డిమాండ్లను అంగీకరించినట్లుగా వాళ్లు ప్రెస్‌లో చెప్పారు. ఫలానా ఫలానా డిమాండ్లను అంగీకరిస్తున్నామని వాళ్లు ప్రెస్‌కు తెలియజేయడం జరిగింది. ప్రెస్‌లో చెప్పింది కూడా వాస్తవం కాదా? కమీషనర్ సంతకం పెట్టింది వాస్తవం కాదా? అదెందుకు అమలు జరగడం లేదు? కారణాలేమిటో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, తమరికి తెలుసు , ఇదే కౌన్సిల్‌లో గత మార్చిలో ఈ ప్రశ్న వచ్చినపుడు నేనుచాలా సవివరంగా సమాధానం చెప్పాను, వివరాలు కూడా ఇచ్చాను. అదే సమయంలో ఇంకా వారి ఆందోళన కొనసాగినప్పుడు, గౌరవ సభ్యులు ఇప్పుడు చెప్పినట్లుగా వాళ్ల ప్రతినిధులతో వచ్చి నన్ను కలవడం జరిగింది. దాని కంటే ముందు ఒక విషయం చెబుతాను. గతంలో వున్న మంత్రిగారు – ఆ

విషయాలను చర్చించి ప్రభుత్వానికి నివేదించమని చెప్పారే తప్ప మీరు చెప్పినట్లుగా ఎక్కడైనా మంత్రి గారి సంతకం వున్నదా లేక మంత్రిగారి సమాధానం వున్నదా అని నేను మినిట్స్‌ను తెప్పించి పరిశీలించాను. అనేక ఫైల్స్‌ను తెప్పించి చూశాను, ఎక్కడా లేదు. కమీషనర్‌తో చర్చించిన నివేదిక మాత్రమే నా ముందున్నది. అయినప్పటికీ మీ అందరూ కోరిన మీదట వారి దగ్గర చర్చించిన అంశాలను తిరిగి నేను కూడా పరిశీలించి, నేను కూడా మీతో ఒక అంగీకారానికి వచ్చాను. అంగీకారానికి వచ్చిన అంశాలన్నింటికీ తగిన ఉత్తర్వులు ఇచ్చాను అని నా జవాబులో చెప్పాను. ఆ ఉత్తర్వులు ఏమైనా ఉల్లంఘన జరిగి వుంటే నివేదిస్తే బాగుంటుంది. ఆ డిమాండ్స్ ఏమిటో తెలియజేస్తే వాటి మీద మేము తీసుకున్న చర్యలేమిటో ఒక్కొక్కటి తెలియపరచమంటే తెలియజేస్తాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః కనీస వేతనాలు అమలు చేస్తామని, జీఓ నెం .3 ను అమలు చేయడానికి ఆదేశాలు ఇస్తామన్నారు. జీఓ నెం. 3 ను ఇంప్లిమెంటు చేస్తామన్నారు. జీఓ కూడా వాళ్లకు సర్క్యులేట్ అయింది. కానీ 30 శాతం కన్నా ఎక్కువ ఖర్చు చేయడానికి వీలు లేదనే నిబంధనను ఆధారంగా చేసుకుని వాళ్లు ఇవ్వకపోతే మేము ఏమి చేయాలని మీరు అడిగారు. దానికి మినహాయింపు ఇవ్వమని అడిగాం . 20, 30 ఏళ్ల నుంచి యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన వాళ్లు తక్కువ జీతాలతో గ్రామ పంచాయతీ వర్కర్స్‌గా పని చేస్తున్నారు, వాళ్లకు ఇప్పటికైనా కనీస వేతనాలు అమలు చేయండి. ఆ 30 శాతం కన్నా అధికంగా ఇచ్చే అవకాశాన్ని మీరు పరిశీలించి అమలు చేయాలని చెప్పాం . ఈ విషయాలపై ఆలోచన చేస్తాం, పరిశీలించి అమలు చేస్తామని చెప్పారు.

రెండో విషయం – పియఫ్, ఇయస్ఐ గురించి. పియఫ్‌కు కార్మికులు 12.5శాతం, స్టేటు గవర్నమెంటు 12.5శాతం కట్టాలి. ఈ మొత్తాన్ని కొంత మంది కార్మికుల దగ్గర వసూలు చేస్తున్నారు గాని కొన్ని ప్రాంతాలలో వసూలు చేయడం లేదు. ఈ విషయంలో చర్యలు తీసుకుని ఖచ్చితంగా దీన్ని అమలు చేయాలని చెప్పాం .

మూడు – గతంలో 27రోజులు సమ్మె చేసినప్పుడు ఆ సమ్మె కాలానికి కూడా జీతం ఇచ్చారు, అప్పుడు బొత్సా సత్యనారాయణగారు మంత్రిగా వున్నారు. కానీ గౌరవ జానారెడ్డిగారు మంత్రిగా వచ్చిన తర్వాత 33 రోజులు సమ్మె చేశారు, ఆ సమ్మె కాలానికి కూడా జీతం ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదు. నాలుగు– సంవత్సరానికి రెండు యూనిఫార్మ్స్ ఇస్తామని గౌరవ జానారెడ్డిగారు మాతో అంగీకారానికి రావడం జరిగింది. అది కూడా ఇవ్వడం లేదు. సుమారుగా 30వేల మంది గ్రామ పంచాయితీ కార్మికులు ఈ విధంగా అనేక రకాలుగా ఇబ్బందులతో వున్నారు. ఇద్దరు మంత్రులతో రెండు సార్లు అగ్రిమెంటు జరిగింది . రెండుసార్లు సమ్మెలు జరిగాయి, కానీ సమస్యలు పరిష్కారం కావడం లేదు.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ కార్మికులు Provincial workers కాదు. వాళ్లు రెగ్యులర్ వర్కర్స్ కాదు. అందులో కొంతమంది పార్ట్‌టైమ్ వర్కర్స్ కూడా కాదు, కాంట్రాక్ట్ వర్కర్స్ కాదు. అవుట్‌సో

ర్సింగ్‌లో వున్నారు. వాళ్లకు లీవులుండవు. ఏది చేసినా గ్రామ పంచాయతే చేయాలి. అందులో ప్రభుత్వానికి రోల్ లేదు. అయినప్పటికీ ఆ 33 రోజులకు సంబంధించి డబ్బును గ్రామ పంచాయతీలకు compensate చేయాలా లేక గ్రామ పంచాయతీలతో ఇప్పించాలా అనే విషయం నేను చర్చించిన మేరకు అది పరిశీలనలో వుంది, సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తాం .

ఉ.10.50

అధ్యక్షా, సభ్యులు జి.వో. నెం.3 విషయం గురించి అడిగారు. ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు వారికి సంబంధించి ప్రభుత్వం నుండి ఒక జి.వో ఉన్నది. దాని ప్రకారం వారి రిక్రూట్‌మెంట్ మరియు వేతనాలు ఏ విధంగా ఇవ్వాలనే నిబంధనలు అందులో ఉన్నాయి. ఆ ప్రకారమే అమలు అవుతుంది. కానీ, సభ్యులడిగే 30వేలమంది అందులో లేరు. ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనల కింద అపాయింట్ చేసి రిక్రూట్ చేసినవారందరికీ జీతాలు గతంలో రూ.5వేలు, ఇప్పుడు రూ. 8,400లు ప్రకారం కంటిన్యూగా అమలు అవుతున్నది. అందులో సందేహమే లేదు. ఆ విధంగా అపాయింట్ అయి ఇప్పుడు జీతం రాకపోతే నాకు వెంటనే తెలియపరిస్తే తప్పకుండా within no minutes పరిష్కరిస్తాను. అలాగే, సభ్యులడిగిన అంశాల విషయంలో గ్రామ పంచాయతీ పరిష్కరించవలసిన అంశాలు గ్రామపంచాయతీ పరిధిలో, రాష్ట్రప్రభుత్వ పరిధిలో చేయవలసినవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించేందుకు అవసరమైన ఆర్డర్స్ జారీ చేశాము. ఒకటి, రెండు అంశాలు మాత్రం పరిశీలనలో ఉన్నాయి. పంచాయతీ సెక్రటరీలు, కారోబార్స్, 1108 మందికి మెడికల్ ఇన్‌వాలిడేషన్‌కు సంబంధించి మూడు రోజుల క్రితమే జీ.వో ఇచ్చి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 2,200 మంది కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి పరిశీలన చేసి జి.ఏ.డి మరియు ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు పంపడం జరిగింది. కారోబార్, బిల్ కలెక్టర్ల విషయమై సుమారు 14, 15వందలమందికి కొన్ని రిలాక్సేషన్ చేసి, రెగ్యులరైజ్ చేయడానికి కూడా పరిశీలనలో ఉన్నది. మన చర్చల తరువాత వారికి కొంత న్యాయం జరుగుతుందని గౌరవసభ్యులు గమనించాలి.

ఈ.ఎస్.ఐ విషయానికి వస్తే – అది లేబర్ కమీషనర్ అమలు చేయవలసిన అంశము. అది చట్టాలకు, నిబంధనలకు లోబడి గ్రామ పంచాయతీలు అమలు చేసుకోవలసిన అంశంగా ఇన్‌స్ట్రక్షన్స్, డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. అమలు చేయవలసింది అక్కడ. అమలు చేయకపోతే చర్యలు తీసుకోవలసిన డిపార్టుమెంట్‌లు వేరు. ఒకవేళ ఏదైనా సలహాగానీ, సహాయం గానీ ఇవ్వాలంటే నేను ఇస్తాను గానీ, అది తెచ్చి నన్నే పూర్తి చేయమంటే ఎలా? 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన పరిపాలనా సంస్థ గ్రామ పంచాయతీ. దానికే అన్ని హక్కులు ఉంటాయి. వాళ్లే అన్నీ చేసుకుంటారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అప్పులు ఉన్నాయి గానీ, డబ్బులు లేవు సార్. పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ విషయంలో మంత్రిగారు జోక్యం చేసుకుంటే న్యాయం జరుగుతుంది.

శ్రీ కె. జానారెడ్డి : ఎవరైతే టెండర్ల ద్వారా ఔట్ సోర్సింగ్ వారిని తీసుకున్నారో, వారితో మాట్లాడి ఈ.ఎస్.ఐకు సంబంధించి వాటిని అమలయ్యేలా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ మరొక సమస్య ఉన్నది. దానిపై కౌన్సిల్‌లో కేవలం రెండు నిముషాలు సమాధానమిస్తే సరిపోదు. 20మంది వర్కర్స్ ఉంటేనే లేబర్ కమిషనర్ వచ్చి అమలయ్యేలా చూస్తారు. 20మంది వర్కర్స్ లేకపోతే ఏమీ చేయడానికి వీలు ఉండదు. ఔట్‌సోర్సింగ్‌లో పెట్టుకున్నవాళ్లే 90శాతం మంది ఉన్నారు. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు పరిశీలిస్తే ఇవన్నీ అమలు కాని తీరు, పరిస్థితి అర్థం అవుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు :(మంత్రిగారిని ఉద్దేశించి మాట్లాడుతూ) మళ్లీ ఒకసారి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయండి సార్. వాళ్ల సమస్యలు చెప్పుకుంటారు.

శ్రీ కె. జానారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటిదో, లోకల్ ప్రభుత్వాలు కూడా అటువంటిదే. వాళ్ల చట్టసభలలోనే ఇవన్నీ పూర్తి కావాలి. మన చట్ట సభలలో కాదు. మన చట్ట సభలలో పరిశీలించి తగిన విధాన నిర్ణయం చేయాలి. అవసరమైతే ఫైనాన్స్ కొరకు రాష్ట్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత అవసరమైన డబ్బు పంపాలి తప్ప, వారి పరిపాలనలో మనం జోక్యం చేసుకోరాదు అనే విషయాన్ని గౌరవసభ్యులు మరోసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Question No.116

SRI M.S. PRABHAKAR RAO: Sir, with your permission, before I put the question, I want to state that yesterday we had a serious discussion that the Hon'ble Minister has convened a meeting in the Board Office....

MR. CHAIRMAN: Prabhakar garu, if it is concerned with the question, you can raise it as supplementary. Now put your question.

## నీటి పన్ను పెంపుదల

ప్రశ్న నెం.6135 (116)

సర్వశ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నీటి పన్నును పెంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, గృహ సంబంధ, వాణిజ్యపరమైన వినియోగానికి పన్నును ఎంత మేరకు పెంచడమవుతుంది;

ఇ) అందుకు గల కారణాలు ఏమిటి?

సమాధానం

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ యం. మహీధర్ రెడ్డి) ః

అ) 10-11-2011 తేదీ గల మండలి ప్రొసీడింగుల నెం.136 ప్రకారం 1-12-2011 తేదీ నుండి హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలి నిర్వహణా ప్రాంతంలో మాత్రమే నీటి పన్నును పెంచడమయింది. అయితే, రాష్ట్రంలోని మునిసిపాలిటీలు / మునిసిపలు కార్పొరేషన్లన్నింటిలో కాదు.

ఆ) హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలి నిర్వహణా ప్రాంతంలో 01-12-2011 తేదీ నుండి సవరించిన నీటి టారిఫ్ రేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | గృహ సంబంధ మురికివాడలు | | | గృహ సంబంధ | | | వాణిజ్య | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | స్లాబ్ కిలో లీటర్లలో | మునుపటి ధర రూ. | సవరించిన ధర రూ. | స్లాబ్ కిలో లీటర్లలో | మునుపటి ధర రూ. | సవరించిన ధర రూ. | స్లాబ్ కిలో లీటర్లలో | మునుపటి ధర రూ. | సవరించిన ధర రూ. |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 0–15 | రూ.6/– | రూ.7/– | 0–15 | రూ.6/– | రూ.10/– | 0–15 | రూ.6/– | రూ.20/– |
| 2 | | | | 16–30 | రూ.8/– | రూ.12/– | 16–30 | రూ.8/– | రూ.35/– |
| 3 | | | | 31–50 | రూ.15/– | రూ.22/– | 31–50 | రూ.15/– | రూ.35/– |
| 4 | | | | 51–100 | రూ.20/– | రూ.27/– | 51–100 | రూ.20/– | రూ.35/– |
| 5 | | | | 101–200 | రూ.25/– | రూ.35/– | 101–200 | రూ.25/– | రూ.50/– |
| 6 | | | | 200 పైగా | రూ.35/– | రూ.40/– | 200 పైగా | రూ.35/– | రూ.50/– |

ఇ) విద్యుత్ ఛార్జీలు, అమలు నిర్వహణ వ్యయాలలో అసాధారణ పెరుగుదల కారణంగా నీటి పన్నును పెంచడమయింది.

శ్రీ ఎం. ఎస్. ప్రభాకర రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ఈ రోజు చాలా బాధాకరమైనటువంటి విషయం. వాటర్ టారిఫ్ పెంచితే పెంచారు గానీ, ఒక సిస్టమ్ లేకుండా ఇష్టం వచ్చినట్లు పెంచారు. ముఖ్యంగా డొమెస్టిక్ క్యాటగిరీలో స్లాబ్‌వైజ్‌గా చూసినట్లయితే వేరియేషన్లు కనబడుతున్నాయి. ఒకచోట ఒక రూపాయి, ఒకచోట నాలుగు రూపాయలు మరొకచోట ఏడు రూపాయలు పెంచారు. ఈ విధంగా వేరువేరుగా పెంచడం జరిగింది. వాణిజ్యపరంగా చూసినట్లయితే మరీ ఇష్టంవచ్చినట్లు పెంచడం జరిగింది. ఒక చిన్న పాన్ షాపువానికి ఏ విధంగా వర్తిస్తుందో, ఒక ఫైవ్‌స్టార్ హోటల్ వానికి కూడా అదే డబ్బు వర్తించే విధంగా ఉన్నది. కమర్షియల్ విషయానికి వస్తే, ఫస్ట్ స్లాబునుండి సెకండ్ స్లాబుకి వెళ్లేవరకు మినిమమ్ వాడుతున్న వారికీ, మాగ్జిమమ్ వాడేవానికి కూడా ఒకటే రేటు పెట్టారు. ఇందులో 8 రూపాయల నుండి 27రూపాయలు ఒకేసారి పెంచారు. ఏదైనా సిస్టమ్‌లో లాజికల్‌గా ఉండాలి కదా! అదే కాకుండా ఇంట్లో కింద చిన్న మల్గీ పెట్టుకుని పైన ఇల్లు కట్టుకుంటే మొత్తం కమర్షియల్‌కింద ట్రీట్ చేస్తున్నారు. గతంలో ఇదేవిధంగా కింద మల్గీ ఉండి, పైన ఇల్లు ఉంటే కింద కమర్షియల్ పర్‌పస్ క్రింద ఇచ్చేవారు, పైన డొమెస్టిక్ క్రింద ఇచ్చేవారు. ఇప్పుడు ఆ సిస్టమ్ తీసేసి కింద మల్గీ ఉంది కాబట్టి వాళ్లు కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తున్నారు కాబట్టి, మొత్తం బిల్డింగ్ అంతా కమర్షియల్ కింద మార్చి వేసి డబ్బును ఆ విధంగా వసూలు చేస్తున్నారు. ఇది నిజంగా చాలా బాధాకరమైన విషయం. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి. ముఖ్యంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వారికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. అసలు ఎందుకు పెంచవలసి వచ్చింది అని అడిగితే బోర్డు లాసెస్‌లో ఉన్నది అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః కరెంటు ఛార్జీలు పెరిగాయి అని అంటున్నారు.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావుః కరెంటు ఛార్జీల విషయంలో గతంలో డొమెస్టిక్ ఉన్నవాటిని, ఇప్పుడు కమర్షియల్ చేస్తున్నారు. మరి వీటన్నింటినీ బోర్డు వారు వెళ్లి వెరిఫై చేయాలి కదా! 25 శాతం మునిసిపల్ ప్రాపర్టీ టాక్స్ బోర్డుకు రావలసి ఉన్నది. దానిని బోర్డు వారు వసూలు చేయలేదు. దానిని తీసుకువచ్చి ప్రజలపై భారం వేస్తామంటే ఎలా? రూ.125కోట్లను ప్రభుత్వ శాఖలనుండి బోర్డువారు వసూలు చేయలేదు.

MR. CHAIRMAN: What is your specific supplementary...

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావుః అధికారుల ఇన్‌ఎఫిషియన్సీ వల్ల సామాన్యులపై ఎందుకు భారం వేయాలి? వీళ్లు కలెక్షన్ చేయనందువల్ల దానిని పేదవారు ఎందుకు భరించాలి? It is the total inefficiency of the officers in collecting the money.

డా. కె. నాగేశ్వర్ ః సార్, మూడవ ప్రశ్నలో ఇందుకు కారణాలేమిటి అని అడిగితే, మంత్రిగారు సగం సమాచారం దాచేశారు. అందులో కోట్ చేసిన ప్రొసీడింగ్స్ 136లో హైదరాబాదు వాటర్ బోర్డు వారు చెప్పిన మొదటి కారణం ఏమిటంటే – ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఏజెన్సీలు డబ్బులు కట్టడం లేదు. పలు ధఫాలుగా పర్స్యుయేషన్ చేసినప్పటికీ వాళ్లు మాకు రూ.172 కోట్లు బకాయి పడ్డారు, అందువల్ల మేము పెంచవలసి వస్తోంది అని సాక్షాత్తు హైదరాబాదు వాటర్ వర్క్స్ వారు ఇదే ప్రొసీడింగ్స్‌లో చెప్పారు. రెండవది – ఏమంటే మంత్రిగారు సమాధానంలో తప్పు రాశారు.

ఉ. 11.00

అసాధారణ రీతిలో విద్యుత్ ఛార్జీల పెరుగుదల అని వ్రాశారు. అది సరి కాదు. ఆ ప్రొసీడింగ్స్ ప్రకారం ముందు చెప్పింది ఏమిటంటే ప్రజల త్రాగునీటి పన్నుల కోసం ఇండస్ట్రీ టారిఫ్‌ను విధిస్తున్నారు. న్యాయశాస్త్రం చదివిన మీరు ఈ విషయం గురించి చెప్పండి. Is it a case that the supply of drinking water to the people of Hyderabad comes under the Industrial activity? ప్రజలకు మంచినీరు త్రాగించడమే ఇండస్ట్రియల్ యాక్టివిటీ అయితే యిక ఏది ఇండస్ట్రియల్ యాక్టివిటీ కాదో నాకు అర్థం కావడం లేదు. మూడవ విషయం, ఆస్థిపన్నులో 25% వాటా గవర్నమెంటు ఆర్డర్ 461 ప్రకారం వాటర్ వర్క్స్ బోర్డుకు రావాలని కానీ, ఆ విధంగా బోర్డుకు నిధులు రావడం లేదని చెప్పారు. మరి యివన్నీ ఎందుకు సమాధానంలో చెప్పడంలేదు. సభలో అతిథులున్నారు. మనం ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉన్నాము. ఏనాడూ మంత్రిగారు కరెక్టుగా సమాధానం చెప్పడం లేదు? ఈ విషయంలో దయచేసి సూటిగా సరైన సమాధానం చెప్పవలసిందిగా రెండు చేతులు జోడించి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ( తూర్పు, పశ్చిమ గోదావరి ) : అధ్యక్షా, పన్నుల విషయంలో ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి. మంత్రిగారు మాట్లాడుతూ పెంచిన నీటి పన్నులు ఒక్క హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంత ప్రజలకు మాత్రమే వర్తిస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకుగానీ, మునిసిపల్ కార్పోరేషన్లకు గానీ ఈ పన్నుల పెంపుదల వర్తించదనే విషయం వ్యక్తం చేశారు. Is there any proposal by the Government, in the coming days, for hike in water cess in other areas? రెండవ విషయం ఏమిటంటే, ఇక్కడ వారు యిచ్చినటువంటి టారిఫ్ చూసినట్లయితే మురికి వాడలలో నివసించే ప్రజలకు రూ. 6 నుంచి 7 లకు రేటు పెంచడం జరిగింది. అదే విధంగా గృహ మరియు వాణిజ్య సముదాయాలకు కొంచెం ఎక్కువగా పన్నులను పెంచడం జరిగింది. నేను ముఖ్యంగా అడిగేదేమిటంటే, మురికివాడలలో నివసించే ప్రజానీకానికి పన్నుల పెంపుదల వర్తించకుండా నిలుపుదల చేయాలని, ఎక్కువగా ఉన్న గృహసంబంధ

పన్నులను కూడా తగ్గించే విధంగా తగిన చర్యలను తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకురు ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు సర్వశ్రీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, శ్రీ కె. నాగేశ్వర్, శ్రీ రుద్రరాజు పద్మరాజు వాటర్ టారిఫ్ పెంపుదల గురించి కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. గౌరవసభ్యులు శ్రీ ప్రభాకర్‌రావు చెప్పిన ట్లు ఏ ప్రాంతంలో కూడా పాన్ డబ్బాలకు, కమర్షియల్ షాపులకు వర్తించే విధంగా పన్నులను వసూలు చేయడం జరగడం లేదు. చిన్న చిన్న పాన్‌డబ్బా యజమానుల నుంచి కమర్షియల్ రేట్లను వసూలు చేయవద్దని చాలా కాటగారికల్‌గా అన్ని విభాగాలకు చెందిన జనరల్ మేనేజర్లకు మేము స్పష్టమైన ఆదేశాలు కూడా యివ్వడం జరిగింది. ఎక్కడయినా అలాంటి పొరపాట్లు జరిగితే, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన సంబంధిత అధికారులపై ఖచ్చితంగా తగిన చర్యలు తీసుకుని వెంటనే ఆ పన్నులను నిలుపుదల చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రెండవది, గవర్నమెంటు ఆర్గనేజేషన్‌ల నుంచి పన్నుల బకాయిలు భారీ మొత్తంలో వసూలు చేయవలసి ఉందని, గవర్నమెంటు సంస్థల నుంచి బాకీల వసూలు చేయలేకపోతున్నందున ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులు విధిస్తుందనే అంశాన్ని గౌరవ సభ్యులు లేవనెత్తారు. దీనికి సంబంధించిన కొన్ని విషయాలు తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేయవలసి ఉంది. కృష్ణా ఫేజ్-2 ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. జె.ఎన్.ఎన్.ఆర్.ఎమ్. పథకం క్రింద కొంత భాగం కేంద్ర ప్రభుత్వం భరిస్తే, జల మండలి కట్టవలసిన వాటా 50%, రాష్ట్ర ప్రభుత్వ వాటా 15%, మొత్తం 65% మొత్తాన్ని సుమారు రూ. 1250 కోట్లు (రింగ్ మెయింట్‌నెన్స్ ఖర్చులతో కలిపి) వీటికైన ఖర్చు మొత్తంలో 65 శాతం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా భరాయించిన విషయాన్ని కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. వివిధ శాఖల నుంచి చెల్లించవలసిన నీటిపన్ను బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం జలమండలికి చెల్లించడంతోబాటు ఇటీవల జరుగుతున్న మూసీ నది యొక్క దక్షిణ మరియు ఉత్తర భాగానికి సంబంధించిన సీవరేజ్ పనులకు, కన్‌స్ట్రక్షన్ గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం తన యొక్క 15% నిధులను భరిస్తూ ఉంది. జలమండలి యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని జల మండలికి కట్టవలసిన 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరాయించడానికి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

2002 వ సంవత్సరం తరువాత పన్నుల సవరణ చేయడం జరుగుతుంది. 2002 వ సంవత్సరాన్ని పరిశీలిస్తే, అప్పుడున్న నిర్వహణ ఖర్చులు, అప్పుడున్న ఏరియా కూడా డబుల్ అయింది. హైదరాబాదు నగరం, గ్రేటర్ హైదరాబాదుగా మారిన తరువాత, గ్రేటర్ హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు కూడా నీరు అందించవలసిన పరిస్థితి ఉంది. అప్పటినుంచి ఇప్పటివరకూ 400% వరకూ కరెంటు ఛార్జీలు పెరగడం జరిగింది. సుమారు 40% పైగా ఆపరేషన్ కాస్ట్ పెరగడం జరిగింది.

పెరిగిన సిబ్బంది సంఖ్యను బట్టి జీతభత్యాలు సుమారు 30% పైగా ఖర్చు పెరగడం జరిగింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఇప్పటివరకూ సుమారు రూ. 16 కోట్లు ఆదాయానికి, ఖర్చుకు మధ్య తేడా ఉంది. సుమారు రూ. 350 కోట్లకు పైగా డెఫిసిట్ కనబడుతుంది. ఇదే రకంగా జలమండలి భారాన్ని మోయాలంటే, పెరుగుతున్న అన్ని రకాల వ్యయాలను, కేవలం విద్యుత్ ఛార్జీల పెరుగుదల మాత్రమే కాకుండా, అమలు నిర్వహణ వ్యయాల్లో వీటన్నిటికీ కలిపి వీటిలో వస్తున్న భారీ తేడాలను దృష్టిలో పెట్టుకుని, పెరుగుతున్న ధరలు, జీతభత్యాలు, కరెంటు ఛార్జీలు, నిర్వహణ మెయింట్‌నెన్సు, కెమికల్స్ ఖర్చులు, గ్యాస్ ఖర్చులు, పైపుల మరమ్మత్తు ఖర్చులు, సివరేజి క్లీనింగు మెషీన్ల కొనుగోలు మరియు మెయింట్‌నెన్సు ఖర్చులన్నింటికీ కలిపి అవుతున్న ఖర్చును దృష్టిలో పెట్టుకుని పేదవాడికి భారం కాకూడదని, స్లమ్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు 0 - 15 కిలో లీటర్ల వరకూ కేవలం రూ. 6 నుంచి రూ. 7 లకు మాత్రమే పెంపుదల చేయడం జరిగింది. ఇంతకు ముందు కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ పన్నుల రేట్లు ఒకే రకమైన స్లాబ్ క్రింద ఉండేవి. అలా కాకుండా ప్రస్తుతం వాటిని డిఫరెన్షియేట్ చేసి సెపరేట్ చేయడం జరిగింది. ఆ విధంగా సెపరేట్ చేయడం వల్ల, ఎవరైతే అధికంగా మరియు కమర్షియల్‌గా నీటిని వాడుకుంటున్నారో వారికి భారం పడుతుందిగానీ పేదవారికో లేక మధ్యతరగతి వారికో భారం కలిగించేలా పన్నుల పెంపుదల లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు పద్మరాజుగారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మిగతా మునిసిపాలిటీలో కూడా సమీప భవిష్యత్తులో వాటర్ చార్జిలను పెంచే ఉద్దే శ్యం ఉందా అని అడిగారు. వాటర్ ఛార్జీలు పెంచే కార్యక్రమం ప్రభుత్వానిది మాత్రమే కాదు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వాటర్ ఛార్జీలను పెంచాలని లోకల్ బాడీలు నిర్ణయం తీసుకున్న తర్వాత దాని ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ప్రపోజల్‌ను పంపించడం జరుగుతుంది. లోకల్ బాడీల ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పెంచే ఆలోచనగానీ విధానంగానీ లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పది సంవత్సరాల తర్వాత నిర్వహణలో ఉన్న విధివిధానాల గురించి, పెరుగుతున్న ధరల గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. కాబట్టి ఈ పెరుగుదల వల్ల ఏ ప్రాంతంలోని, ఏ వర్గానికీ యిబ్బంది కలుగకూడదనే ఆలోచనతో అనేక సార్లు ప్రభుత్వం చర్చించడం జరిగిందని గౌరవ సభ్యులు కూడా గమనించాలి.

ఉ11.10

నీటి కొరతకు సంబంధించి ఇటీవల నిర్వహించిన సమావేశానికి ఎం.ఎల్.సీలను ఆహ్వానించని విషయాన్ని సభలో గౌరవ సభ్యులు ప్రభాకర్‌గారు ప్రస్తావించినట్లు తెలిసింది. నీటి కొరతకు సంబంధించి

అసెంబ్లీలో ప్రశ్న వచ్చినపుడు, ఈ ప్రశ్న అడిగిన సభ్యులందరితో మరుసటిరోజు సమావేశాన్ని నిర్వహించమని స్పీకర్‌గారు అసెంబ్లీలో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా వారితో సమావేశం నిర్వహించి వారి ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను చర్చించడం జరిగిందే తప్ప ఎవరినీ పక్కన పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డా. కె.నాగేశ్వర్ ( మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః అధ్యక్షా, ఇండస్ట్రీలకు వాటర్ సప్లై ఎలా వర్తిస్తుంది? అలాగే కృష్ణా మూడవ దశ, గోదావరి జలాల నీళ్ళకు సంబంధించి రు.172 కోట్లు కట్టలేదని మంత్రిగారు అంటున్నారు. దీనిపైన ప్రభుత్వ ఉత్తర్వులు ఉంటే సభ ముందు ఉంచమనండి. కృష్ణా మూడవదశకు, గోదావరికి, నాగార్జునసాగర్‌కు, భాక్రానంగల్‌కు ఇచ్చాము గనుక రు.172 కోట్లు కట్టలేదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉంటే ఇవ్వమనండి. Without issuing the Government Order, how can they do it? Is it the way, the Government functions?

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు ( రంగారెడ్డి, హైదరాబాద్ ) ః అధ్యక్షా, గతంలో ప్రతీ ఇంటికి రెండవ నీటి కనెక్షన్ ఇచ్చేవాళ్ళు. ఇప్పుడు ఇవ్వడం లేదు. మరలా ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా? అలాగే వాటర్ బోర్డువారు మినరల్ వాటర్ ప్లాంట్ కొరకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి మొత్తం ప్లాంట్ రెడీ చేసి మల్టీ నేషనల్ కంపెనీల ఒత్తిడి వల్ల ఆపేశారు. Kenley Company earns Rs.15,000/- per Kilo Liter of water, whereas, it is remitting @ Rs.90/- per Kilo Liter to the Water Board. Thus, there is lot of variation. Why not our Water Board starts its own Mineral Water Plant, as we have got good infrastructure also?

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, రెండవ కనెక్షన్ ఇచ్చే ఆలోచన బోర్డులో ఏమీ లేదు. ఈ రోజు మనకు ఉన్న డిమాండ్‌కు, వాటర్ సప్లైకు మధ్య గ్యాప్ ఉంది. ఈ గ్యాప్‌లు మేము భర్తీ చేసుకునేదాకా కూడా సెకండ్ కనెక్షన్ ఇచ్చే ప్రతిపాదన లేదు. ఎ.పి ట్రాన్స్‌కో వారు నీటి సరఫరాను పరిశ్రమల కేటగిరీ కిందకు చేర్చడం జరిగిందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళగా, ఈ నెలాఖరులో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని వారు చెప్పారు. ఆ సమావేశంలో పరిష్కారం లభిస్తే ఖచ్చితంగా మనం వినియోగదారుల మీద భారాన్ని తగ్గించడానికి వీలవుతుంది. డిసెంబర్ నుండి పెంచిన ట్యారిఫ్‌ను వసూలు చేస్తున్నాము. బోర్డు ఆదాయ, ఖర్చులకు పెంచిన ట్యారిఫ్ సరిపోతోంది. ఎక్కడా కూడా మిగులు అనేది లేదు. రెవెన్యూ రిసీట్స్ రు.55 కోట్లు ఉంటే రెవెన్యూ ఖర్చులు కూడా రు.55 కోట్లు అవుతోంది. అలాగే పరిశ్రమల కేటగిరీ విషయాన్ని వాటర్‌బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఖచ్చితంగా ఈ నెలాఖరులోగా ఒక మంచి వార్తను వినవచ్చనే ఆశతో మేమందరమూ ఉన్నాము. అలాగే మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టే ఆలోచన బోర్డుకు లేదు.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు : ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్‌లో ఇప్పటికే మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టారు. కానీ కంపెనీల ఒత్తిడి వల్ల ఆపేశారు.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : సిబ్బంది, నిర్వహణ వ్యయాలను నిర్వహించుకునే పరిస్థితులలో బోర్డు లేకపోవడమేగాక, ఉన్న నష్టాలతోనే కునారిల్లుతున్నందువల్ల అదనమైన భారాన్ని నిర్వహించుకోవడానికి సిద్ధంగా లేదు. అయితే బోర్డు ఇంటర్నల్ వాడకానికి చిన్న ప్లాంట్ మాత్రం ఉంది. అది తప్పితే కమర్షియల్ లైన్స్‌లో ఎక్కడా ప్లాంట్‌లు పెట్టలేదు. అలా పెట్టే ఆలోచన కూడా బోర్డుకు లేదు. అదే విధంగాఈ నష్టాల నుంచి బయటకు రావడానికి ఇంకా కొన్ని విధాయక నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచన కూడా చేస్తున్నాము. ఈ నెలలో ముఖ్యమంత్రిగారితో జరిగే సమావేశంలో కూడా బోర్డును నష్టాల నుంచి శాశ్వతంగా బయటకు తీసుకురావడంతోబాటు వినియోగదారులపై భారం పడకుండా కూడా ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి మొత్తం మాకు ఇవ్వండి. మేము మీకు పేమెంట్ చేస్తామని జి.హెచ్.ఎం.సి ప్రతిపాదన చేయడం జరిగింది. ఈ ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. నెలాఖరులో నిర్వహించే సమావేశంలో పరిష్కారం లభించిన తర్వాత బోర్డుకు సంబంధించిన నష్టాలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉంటుందని మాత్రం తమరి ద్వారా గౌరవ సభ్యులకు స్పష్టంగా తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: We have still to complete two questions. We will take them up, after a Tea Break. Now, the House is adjourned for 20 Minutes.

## బ్రాహ్మణి స్టీల్సుకు భూ కేటాయింపు

ప్రశ్న నెం.6168 (119)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, మెట్టు గోవింద రెడ్డి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) బ్రాహ్మణి స్టీల్స్, ఎయిర్‌పోర్ట్‌కు కేటాయించిన సుమారు 15,000 ఎకరాల భూమిని వారు షెడ్యూలు ప్రకారం ప్రాజెక్టును పూర్తిచేయలేకపోయినందున తిరిగి స్వాధీనం చేసుకునే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అనుమతి లేకుండా భూమిని తాకట్టు పెట్టి రూ.350 కోట్లను అప్పుచేసి వాస్తవాన్ని మరుగుపరిచినందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) తాకట్టుపై అప్పుచేసి ఏవైనా అదనపు రుణాలను తీసుకోవడం జరిగిందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు తదుపరి విచారణ ఏదైనా నిర్వహించడమయిందా?

గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి ( డా. జె. గీతారెడ్డి)

అ) ప్రాజెక్టును అమలు పరచనందుకు మెస్సర్స్ బ్రాహ్మణి ఇండస్ట్రీస్ లిమిటెడుకు ప్రభుత్వం షోకాజ్ నోటీసును జారీ చేసింది. షోకాజ్ నోటీసుకు ఇచ్చిన సమాధానం పరిశీలనలో ఉన్నది. న్యాయాభిప్రాయం పొందిన మీదట ప్రభుత్వం తగిన చర్యను తీసుకోవడమవుతుంది.

ఆ) కడప జిల్లా, జమ్మలమడుగులోని బ్రాహ్మణి ఇండస్ట్రీస్ లిమిటెడు ప్రాజెక్టు ఇన్‌ఛార్జ్‌పై ఐపిసిలోని 177 విభాగం క్రింద కడప జిల్లా కలెక్టరు క్రిమినల్ కేసు నెం.53/2011ను నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఇ) అవునండీ. కడప జిల్లా రిజిస్ట్రారు, కడప జిల్లా లీడ్-మేనేజరుతో కూడిన ఒక కమిటీ విచారిస్తున్నది. నివేదిక అందవలసి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ప్రభుత్వం షోకాజ్ నోటీస్ ఇష్యూ చేసినట్లు సమాధానంలో ఉంది. షోకాజ్ నోటీసును ఎప్పుడు ఇష్యూ చేశారు? వారు ఎప్పుడు సమాధానం ఇచ్చారు? ఏమని సమాధానం ఇచ్చారు? ఈ భూములను తిరిగి వెనక్కి తీసుకుంటారా అనేది నా ప్రశ్న. దానికి మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అవును, కాదు అనే విషయంలో ఎటువంటి స్పష్టతా లేదు. Sir, the Government has issued Show Cause Notice అని చెప్పేసి అన్నారు. అంటే, ఇందులో క్లారిటీ లేదు. కాబట్టి ప్రభుత్వం ఒక స్పష్టతతో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఏదైతే ఈ భూమికి సంబంధించి అగ్రిమెంట్లలో వైలేషన్స్ అయినాయో, ఎం.ఓ.యూలో వైలేషన్స్ అయినాయో వాటిని గుర్తించి సుమారు 13,790 ఎకరాల భూమిని తిరిగి వెనక్కి తీసుకోవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. కానీ ఆ కమిట్‌మెంట్ ప్రకారం దీనిని తప్పనిసరిగా వెనక్కి తీసుకుంటామనేటటువంటి ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తోందా? దానికి సంబంధించిన వివరణ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, క్రిందటి పర్యాయం ఒక తప్పుడు సమాచారం వారు ఇవ్వడం వలన మంత్రిగారు కూడా ఈ భూమిని తాకట్టు పెట్టి, ఏమీ అప్పు తీసుకోలేదని చెప్పి, ఆయన ఇక్కడ క్షమార్పణ చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, ఈ అంశం మీద కేసు రిజిష్టరు చేశారన్నారు. ఇందులో ఎవరినన్నా అరెస్టు

చేశారా? ఇంకా కేసు అండర్ ఇన్వెస్టిగేషన్ అన్నారు, ఇంకా ఎన్నాళ్లు ఇన్వెస్టిగేషను చేస్తారు? అసలు ఈ కేసు మొదలు పెట్టి ఎన్నాళ్ళు అయింది? సెషన్స్ అన్నీ అయిపోతున్నాయి కానీ, ఒక చిన్న మాటను పట్టుకుని ఇంతకాలం ఇన్వెస్టిగేషనులోనే ఉందంటే, ఎలా? ఆ ఇన్వెస్టిగేషను తాలూకు స్టేజీ ఏమిటి? ప్రస్తుతం అది ఏ స్టేజీలో ఉన్నదో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, ఆ రోజు రూ.350 కోట్లు అప్పు తీసుకున్నారని చెప్పారు. వారు ఇచ్చిన అగ్రిమెంట్లో కానీ, ఎం.ఓ.యూ.లో కానీ స్వంత రిసోర్సెసుతో ప్లాంట్లు పెడతామని అగ్రిమెంటులో ఇచ్చారు. అలా కాకుండా, ప్రభుత్వం తాలూకు అనుమతి లేకుండా, ఈ భూమిని మార్టిగేజ్ చేసి, రూ.350కోట్లు యాక్సిస్ బ్యాంకు నుండి తీసుకోవడమే కాకుండా, గతంలో చేసినటువంటి అప్పులు ఉన్నాయి, వాటిని తీర్చడం కోసమని ఈ లోన్లను ఇస్తున్నామని, ఆ బ్యాంకు ఇచ్చిన లోను ఆర్డర్లలో కూడా చాలా స్పష్టంగా ఈ విషయం చెప్పడం జరిగింది. మేము అడిగే ప్రశ్న ఏమిటంటే, ఇంకా వీటికి సంబంధించి ఏమైనా అప్పులు ఉన్నాయా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మాకు తెలిసిన సమాచారం ప్రకారం యాక్సిస్ బ్యాంకు నుంచి రూ.350కోట్లు అప్పులు ఉన్నాయని చెప్పాము. కానీ, ఆ బ్యాంకు ఉత్తర్వుల ప్రకారం చూస్తే, అదనంగా కూడా దీనిమీద అప్పులు ఉన్నట్లు తెలుస్తోంది. కాబట్టి, వీటి మీద ఏమైనా విచారణ జరిపించారా?

అంతేగాకుండా, ఈ అంశానికి సంబంధించి ముగ్గురు అధికారులతో ఒక కమిటీ వేశామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. ఆ కమిటీని ఎప్పుడు వేశారు? ఇంతవరకు ఆ కమిటీ ఏ విధమైన చర్యలు తీసుకుంది? వీటికి సంబంధించిన అంశాలను వివరంగా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, బ్రాహ్మణి స్టీల్సుకు కేటాయించిన భూమిని తిరిగి తీసుకుని, ఎన్నో సంవత్సరాలుగా క్యాపిటివ్ మైన్స్ లేకుండా, కాంపిటేటివ్ ప్రైస్‌ను మీట్ కాకుండా ఉండడం జరుగుతోంది. నిన్ననే విశాఖపట్టణం నుంచి దాదాపు 2,000 మంది కార్మికులు వచ్చి ప్రభుత్వానికి ఒక మెమోరాండం ఇవ్వడమే కాకుండా, ధర్నా చేయడం కూడా జరిగింది. ఆ భూమిని విశాఖపట్టణం స్టీల్ ప్లాంటుకు క్యాపిటివ్ మైన్సుగా ఈ ప్రభుత్వం తరలించేటటువంటి ఆలోచన ఏమైనా చేస్తున్నదా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు షోకాజ్ నోటీసు డేట్ అడిగారు. ఇవన్నీ ఆయనకు తెలుసు. ఎందుకంటే, గత సంవత్సరం మార్చి 13వ తారీఖున బ్రాహ్మణి స్టీల్సుకు సంబంధించిన అంశం ఒకటి ఈ సభలో చర్చకు వచ్చింది. అప్పుడు నేను వాటికి సమాధానం చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే we issued a Show Cause Notice on 06.05.2011.

శ్రీ దాడి వీరభద్ర రావు ః రిప్లై ఎప్పుడు వచ్చింది...

డా. జె. గీతారెడ్డి ః తేదీ 09.06.2011. మాకు ఇప్పటివరకూ వచ్చిన సమాచారం మేరకు, Charge Sheet will be filed shortly, త్రిసభ్య కమిటీ ఈ నెల మార్చి 25వ తారీఖు వరకూ ఆ కమిటీ నివేదిక కూడా మాకు అందబోతోంది. అంతేగాకుండా, వారు ఉల్లంఘించారని తెలిసిన తరువాత యాక్షన్ తీసుకుంటున్నామని మేము ఇచ్చిన జవాబులోనే చెప్పడం జరిగింది. It's not that we are sitting without any action. వీటికి సంబంధించి కమిటీని కూడా కాన్‌స్టిట్యూట్ చేస్తున్నామని చెప్పడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు గారు విశాఖ స్టీలుకు మైన్స్ ఇస్తారా అని అడిగారు. నిన్ననే ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వవద్దు అనే విషయమై We have not come to that stage. Of course, ఒకప్పుడు 'సెయిల్' (స్టీలు అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) వాళ్లు తీసుకుంటామని చెప్పి చీఫ్ సెక్రటరీకి ఒక లెటర్ వ్రాశారు. చీఫ్ సెక్రటరీగారు మా డిపార్టుమెంట్‌కు కూడా డైరెక్ట్ చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం నేను స్పష్టం చేయదలచుకున్నాను. బ్రాహ్మణి స్టీల్సుకు సంబంధించి భూమిని ఇచ్చింది రెవెన్యూ డిపార్టుమెంటు. ఇరిగేషను డిపార్టుమెంటు వాటర్ ఇచ్చింది. As per 2005-07 Industrial investment policy క్రింద ఇన్సెంటివ్స్ ఇచ్చింది ఇండస్ట్రీసు డిపార్టుమెంటు. కాబట్టి, సెయిల్‌కు ఇవ్వడమా, లేక విశాఖపట్టణం స్టీలుకు ఇవ్వడమా, అనేదానికి సంబంధించిన నిర్ణయం ఎప్పుడు వస్తుందంటే, ఈ కేసులన్నీ మొత్తం పూర్తి అయిన తరువాత ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇస్తే, బాగుంటుందనేది అప్పుడు ప్రాసెస్ ప్రారంభమవుతుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఆ కేసులకు సంబంధించిన ప్రాసెస్ అంతా పూర్తిఅయిపోయిన తరువాత అయినా, ఈ కేసులకు సంబంధించిన ప్రాసెసు అంతా ఎలాగూ క్లియర్ అవ్వవలసిందే. అందులో ఎటువంటి అభ్యంతరం లేదు. దానిని చాలా వేగంగా చేసి, మన రాష్ట్రంలో

చాలా చరిత్ర కలిగి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నటువంటి విశాఖ స్టీలుకు క్యాపిటివ్ మైన్సు గురించి ప్రిఫరెన్స్ ఇస్తామని మంత్రిగారు ఈ సభకు హామీ ఇస్తే సంతోషం.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, మైన్స్ శాఖ నాది కాదు. మైన్స్ శాఖకు సంబంధించిన హామీలు ఇవ్వడం నేను చేయలేను. వాటికి సంబంధించి యాక్షన్ తీసుకోవడం, ఏ ఇండస్ట్రీకి మైన్స్‌ను ఇవ్వాలనేది Sir, we will certainly look into this issue. పాజిటివ్‌గా వెడ్తున్నాము. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో షోకాజ్ నోటీసుకు సంబంధించి 9-06-2011న రిప్లై ఇచ్చారని అన్నారు. అందులో ఉన్న మెయిన్ కంటెట్స్ ఏమిటి అనేది మంత్రిగారిని అడిగాను. ఎందుకంటే, పేపర్లో రకరకాలుగా వస్తున్నాయి. మేము వైలేషన్స్ చేయలేదని, అసలు కండీషన్స్ అగ్రిమెంట్లే లేవనీ, దానికసలు టైం లిమిట్ ఇవ్వలేదని వారు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. యాక్చువల్‌గా వాళ్ళు ప్రెస్‌కు ఒక రిప్లై ఇచ్చి, మీకు మరొక రిప్లై ఇచ్చారేమోనని మా అనుమానం. కాబట్టి, అసలు ఆ రిప్లైలో ఉన్న మెయిన్ కంటెంట్లు ఏమిటో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

*మ.12.40*

డా జె.గీతారెడ్డి: అధ్యక్షా! వారు కలెక్టర్‌కి రిప్లై ఇవ్వడం జరిగింది. Based on the reply, ఆయన కొన్ని సజెషన్లు కూడా చేశారు. I will certainly send those papers to you.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ఇవాళ పేపర్లోవచ్చింది, వారు చెప్పింది ఏమిటంటే, ఎక్కడా కూడా మాకు టైం లిమిట్ లేదు. ఈ ప్లాంట్ ఎన్నిరోజులైనా కట్టవచ్చు, ప్రభుత్వం మాకు టైం లిమిట్ పెట్టలేదు అని మేనేజ్‌మెంట్ తరపునుంచి ప్రకటించారు. అయితే ఎం.ఒ.యు ప్రకారంగా చూసినట్లయితే, దీనికి మూడు సంవత్సరాలకు 21.05.2007 వ తేదీన ఎం.ఒ.యు చేసుకున్నారు. అందులో స్పష్టంగా మూడు సంవత్సరాలు వాలిడిటీ ఇచ్చారు, అంటే 21.05.2010 తో వాలిడిటీ అయిపోతుంది. It is no more existing. అగ్రమెంటు వాలిడిటీ అయిపోయి ఇన్‌వాలీడ్ అయిపోయింది. అందులో కూడా ఫస్ట్ ఫేజ్ 2009 సంవత్సరానికి, రెండవ ఫేజ్ 2011 సంవత్సరానికి పూర్తి చేస్తామని అన్నారు. కానీ ఆ రెండు ఫేజ్‌లు పూర్తి అవలేదు. ఫస్ట్ ఫేజ్ పూర్తవలేదు, అసలు రెండవ ఫేజ్ ప్రసక్తే లేదు. రెండు ఫేజ్‌ల వయొలేషన్లు అయిపోయాయి. ఇకపోతే మూడవ ఫేజ్‌లో 10,000 మందికి ఎంప్లాయిమెంటు ఇస్తామన్నారు, అసలు ప్లాంటే లేదు. సుమారు 4,500 కోట్ల రూపాయలు ఫస్ట్ ఫేజ్‌కి, రూ. 7,500 కోట్లు రెండవ ఫేజ్‌కి ఇన్వెస్ట్ చేయాలి, ఈ ఇన్వెస్ట్‌మెంట్లు చేయలేదు. సొంత ఫండ్లు పెట్టుకుంటామన్నారు, ఎక్కడా కూడా సొంత ఫండ్లు పెట్టుకునే ప్రసక్తే లేదు. కాప్టివ్ మైనింగ్ అనే పేరుతో, అక్కడ ఉన్న మైనింగ్ అంతా తీసుకుని అమ్మేశారు. సుమారు రూ. 10,000 కోట్లు దానిలో సంపాదించడం జరిగింది.

సుమారు 90 లక్షల టన్నులను చైనాకు ఎక్స్‌పోర్టు చేసినట్లుగా ఇటీవల సి.బి.ఐ వారు డిక్లేరు చేయడం జరిగింది. అందులో సుమారుగా రూ. 2,400 కోట్లు ఆ చైనా ఎక్స్‌పోర్టు దగ్గరి నుంచి వచ్చినట్లుగా తెలిసింది. కనీసం ఆ డబ్బుని ఇన్వెస్ట్ చేసినాకూడా ఈ ప్లాంట్ ఎస్టాబ్లిష్ అయి వుండేది. అది కూడా జరగలేదు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం సుమారు రూ. 350 కోట్లు లోను అదనంగా తీసుకున్నారని ప్రభుత్వం నిర్ధారించడం జరిగింది. మేనేజ్‌మెంట్ వారు సుమారు రూ. 1400 కోట్లు ఇన్వెస్ట్‌మెంటు చేసినట్లుగా ప్రకటించారు. కానీ నిజానికి ఎంత ఇన్వెస్ట్‌మెంటు జరిగింది అనేదానిని విచారించారా? ఒకవేళ విచారణ జరిపించినట్లయితే, ఎంత ఇన్వెస్ట్‌మెంట్ జరిగిందో మీ కమిటీ రిపోర్టులో రావడం జరిగింది అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాము. ఇన్ని వయలేషన్లు ఉన్నప్పుడు ఆరవ నెలలో (జూన్) రిప్లై ఇచ్చిన తరువాత, ఇప్పటికీ ఎనిమిది నెలలు పూర్తి అయింది. ఎనిమిది నెలలు ప్రభుత్వం ఏమి చేస్తుంది. రిప్లై ఇచ్చిన తరువాత ఇన్ని నెలలు సమయం తీసుకుంటుంటే, కావాలని డిపార్టుమెంటు వారికి టైం ఇస్తున్నారా? ఇన్ని రకాలుగా వయోలేషన్లు చేశారు కాబట్టి, ఈ అగ్రిమెంటును రద్దు చేసుకుంటున్నాము, ల్యాండును వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనలను సబ్‌మిట్ చేయాల్సిన అవసరం, కంబైన్డ్ ఎఫర్ట్స్‌కోసం మీరంతా కలిసి కూర్చోవాల్సిన అవసరం ఉంది. ప్రతిసారీ సెషన్లు వచ్చినపుడు మేము అడగడం, లాస్ట్‌టైం సెషన్లో అడిగాము కాబట్టి మంత్రిగారు చర్యలు తీసుకున్నారు, వారిని మిమ్మల్ని అభినందిస్తున్నాము. మార్చిలో జరిగిన దానికి ఏప్రిల్‌లో నోటీసు ఇచ్చారు. కానీ దాని ఫాలో అప్ యాక్షన్ ఏమిటి. జూన్‌లో రిప్లై ఇచ్చిన తరువాత ఎనిమిది నెలలు అవుతున్నా కూడా పర్సుయేషన్ లేకపోతే ఎలా. ఇన్ని వయలేషన్లు జరిగిన తరువాత ఇంకా ఎదురు చూడాల్సిన అవసరం లేదు. లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సిన నెసిసిటీ ఏమొచ్చింది. లా డిపార్టుమెంటు వారు, ల్యాండుని వెనక్కు తీసుకోవడానికి వీలులేదని సలహా ఇచ్చారని ఒక పత్రికలో రాసారు. అది నిజమేనా?

డా జె.గీతారెడ్డి ( జహీరాబాద్ ) : అధ్యక్షా! గౌరవ సభ్యులు మైనింగ్‌కి సుమారు రూ.1400 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా చెప్పారు. కానీ already Rs.170.00 Crores have been spent అని మాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. ఫైల్ సర్క్యులేట్ చేయలేదు అన్నారు, The file is in circulation, because it is concerned with three departments. Even, the Law also wants us to go through Irrigation and Revenue Departments. భూమిని స్వాధీనం చేసుకునేది రెవెన్యూ వారు కాబట్టి, వారి దగ్గర నుంచి రావలసి ఉంది. ఫైల్ సర్క్యులేట్ అవ్వగానే తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము. (Referring to Sri Dadi Veerabhadra Rao) Being a former Minister, you know the Government procedures and you have an idea as to how the things go on. We are serious about that matter. The main thing I wanted to say….. మా చిత్త శుద్ధిని శంకించవద్దు. మేము యాక్షన్ తీసుకోవాలనే నిర్ణయంతో ముందుకు వెళుతున్నాము. కాన్సిలేషన్ చేయాలని ఏమీ లేదు. We will go as per the procedure. సి.బి.ఐ వారు ఫైల్స్ తీసుకోవడం వల్ల ఆలస్యం జరిగిందని అధికారులు చెప్పడం జరిగింది. టైం లిమిట్ వాళ్ళు ఫాలో చేయలేదు. మీరు చెప్పినట్టుగానే ఎం.ఒ.యులో మూడు సంవత్సరాలు వాలిడిటీ ఉంది. We are examining the whole issue and I am sure that some action would come shortly.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! మంత్రిగారు ఫైల్ సర్క్యులేషన్‌లో ఉందని చెప్పారు. మీ డిపార్టుమెంటు నుంచి దీనిని రద్దు చేయమని రెవెన్యూ డిపార్టుమెంటుకు సర్క్యులేట్ చేశారా? క్లారిటీ కావాలి. తరువాత, ల్యాండు మీద మార్ట్‌గేజ్ చేసి సుమారు రూ. 350 కోట్లు తీసుకున్నారు. అలా మార్ట్‌గేజ్ చేయడం తప్పు అని మీకు గవర్నమెంటు చెప్పాల్సిన అవసరం ఉంది. బ్యాంకు ఈ మార్ట్‌గేజ్‌ని రిలీజ్ చేసి, ల్యాండును రిలీజ్ చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే బ్యాంకు ప్లడ్జ్‌లో ఉన్నదానిని తీసుకోవడానికి మీకు ఇబ్బంది వచ్చే పరిస్థితి వస్తుంది. లేదా ఒకవేళ ల్యాండు మీరు తీసుకుంటే, రూ. 350 కోట్లు మరియు ఇంట్రెస్ట్ ఇంకా ఇతర అప్పులు ఏమైనా ఉంటే ప్రభుత్వం, బ్యాంకుకు చెల్లించాల్సిన అవసరం ఉంది. దానినుంచి బయట పడటం కోసం ఏ రకమైన చర్యలు తీసుకున్నారు. ఆ ప్లడ్జ్‌ని ఏ రకంగా తప్పించాలి. లేదా వారిని అదర్ ప్రాపర్టీలకు వెళ్ళమని గవర్నమెంటు, బ్యాంకులకు డైరెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. పర్మిషను లేకుండా తీసుకున్నారు కాబట్టి ఆ ప్లడ్జ్ చెల్లదని బ్యాంకులకు ఇన్‌ఫాం చేయవలసిన అవసరం ఉంది. అలా చేశారా?

శ్రీ కె.యాదవ రెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా! మంత్రిగారు సమాధానంలో తీసుకున్న చర్యలను గురించి వారిని అభినందిస్తూ, రెండు ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. ఒకటి కండిషన్లను పూర్తిగా వయొలేట్ చేసి స్వంత భూమిని తాకట్టు పెట్టుకున్నట్టు, ప్రభుత్వ భూమిని తాకట్టు గా బ్యాంకులో చూపించి అప్పు తీసుకోవడం అన్నిటికంటే పెద్ద నేరం. రెండవది, భూమిని అక్వైర్ చేయకూడదనే లీగల్

ఒపీనియన్ ఇవ్వడం జరిగిందా, అది నిజంగా వారి దృష్టికి వచ్చిందా? వస్తే దాని పట్ల ఏమి చర్యలు తీసుకున్నారు. ఈ రెండు విషయాల మీద చర్యలు తీసుకుంటే చాలా వరకు క్లారిటీ వచ్చేది. ఈ రెండు విషయాలలో క్లారిటీ కావాలి.

డా జె.గీతారెడ్డి: అధ్యక్షా! గౌరవ సభ్యులు మార్ట్‌గేజ్ ఆఫ్ ల్యాండు తప్పు, పొరపాటు అని చెప్పారు. There is a G.O. bearing G.O.MS.No.424, dt.05.07.2002 with regard to alienation of Government land to various entrepreneurs for establishment of Industries, mortgaging of the lands for borrowing loans from financial institutions – General-Permission-Accorded. So, way back in the year 2002, there is a G.O., which says that they can mortgage the land and for this a general permission has been accorded. ఇక్కడ జరిగిన పొరపాటేమిటంటే, ఆ విషయం చెప్పకుండా చేయడం, తరువాత హౌజ్‌ను కూడా మిస్లీడ్ చేసి ఏమీ మార్ట్‌గేజ్ చేయలేదు అని చెప్పడం వల్ల సమస్య వచ్చింది. నిజ నిర్ధారణ చేసుకున్న తరువాత ల్యాండు మార్ట్‌గేజ్ అయిందని మాకు తెలిసింది. యాక్సిస్ బ్యాంకు మేనేజర్ కూడా మాకు తరువాత చెప్పడం

జరిగింది. But, as per the G.O. they told us that they can mortgage the land, as per the G.O. may be we would have allowed it. But, they hid the facts from us that is why this problem has come. లీగల్ ఒపీనియన్ అంటున్నారు. We have already sent it. It says that we should get the consent of the other Departments. అది జరుగుతూ ఉంది. We are not delaying it. Whatever we need to do, we are relentlessly doing it.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! లా డిపార్టుమెంటు ఏమి చెప్పింది ?

12.50PM

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, 14 వేల ఎకరాల స్థలం గురించి ఇంత సమయం తీసుకోవడం జరిగింది. జి.ఓ. నెం. 424 తేది 15.7.2002 ప్రకారంగా మార్ట్‌గేజ్ చేయడం జరిగిందని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇంతకుముందున్న రెవెన్యూ మంత్రి గారు (ప్రస్తుతం రెవెన్యూ మంత్రిగారు లేరనుకోండి) సభలో చెప్పింది ఏమంటే ఈ జి.ఓ. నెం.424 తరువాత మళ్లీ ఇంకో జి.ఓ. విడుదల చేయడమైనది, దానిలో ప్రభుత్వ భూములని మార్ట్‌గేజ్ చేయాలంటే, ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి, ఒకవేళ అనుమతి తీసుకోని ఎడల ఆ మార్ట్‌గేజ్ అనుమతి చెల్లదని ఆన్ రికార్డ్ రెవెన్యూ మంత్రి గారు ఇక్కడ హౌస్ లో చెప్పడం జరిగింది, చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం Memorandum of Understanding ఇచ్చేటప్పుడు కూడా ఈ ల్యాండ్‌ను మార్ట్‌గేజ్ చేయవచ్చా, లేదా అనే అనుమతిని అందులో ఇవ్వాలి. ఆ విధమైనటువంటి అనుమతి కూడా ఇందులో ఎక్కడా లేదు. By all means అతను తీసుకున్నటువంటి లోను ఇల్లీగల్ అని చెప్పక తప్పదు. ప్రభుత్వం నుండి అనుమతి ఏమీ లేకుండా ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టడం జరిగింది. అందుగురించి మేనేజ్‌మెంట్ మీద కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని మోసం చేసి, ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టారు గనుక ఐపిసి సెక్షన్ 420 క్రింద అతని మీద ఛీటింగ్ కేసు పెట్టాలి. ఆ భూమిని విడిపించడానికి ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుంది? ఎంత కమిట్‌మెంట్ కావాలి? ఇదంతా అంత తేలిక కాదు కదా? బ్రాహ్మణీ స్టీల్స్ వారు కేవలం రూ.25 కోట్లు ఇచ్చి, 14 వేల ఎకరాలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు దానిని విడిపించుకోవడానికి రూ.350 కోట్లు ప్రభుత్వం చెల్లించాలి. ఇటువంటి వాటికి దారి తీసినటువంటి పరిస్థితులు ఏమిటి? మీరు చార్జ్‌షీట్ ఫైల్ చేయబోతున్నాము అన్నారు. అసలు వారు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కాదు, అధికార దుర్వినియోగం చేసి, ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టి, నియమాలకు, నిబంధనలకు వ్యతిరేకంగా వారు డబ్బు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం కలిగించినందుకు వారి మీద ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు? కేవలం తప్పుడు సమాచారం ఇచ్చినందుకు వారి మీద చర్యలు తీసుకున్నట్టుగా మా దగ్గర సమాచారం ఉంది. ఏ అథారిటీ లేకుండా లోన్‌ను తీసుకోవడం, ఈ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ అంతా మన రాష్ట్రం మీద భారంగా మోపడం, ఇవన్నిటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వాటికి సంబంధించిన సెక్షన్స్‌ని కూడా కలిపి మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మీద కేసు పెట్టాలి. కాని కేవలం అక్కడ పని చేస్తున్నటువంటి ఉద్యోగస్తుల మీద కేసు పెట్టారు, చార్జ్‌షీట్, FIR కూడా అక్కడ పని చేస్తున్న ఇన్‌చార్జ్ మీద పెట్టారు. మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ఛైర్మన్ మీద పెట్టాలి కదా? వాళ్లిద్దరి మీద FIR ఎక్కడ ఉంది? దయచేసి మంత్రి గారు ఆ విషయాన్ని కూడా పరిశీలించాలి. మొదట పెట్టిన కేసు కేవలం తప్పుడు సమాచారం శాసన మండలికి ఇచ్చినందుకు మాత్రమే. ఇప్పుడు మేనేజ్‌మెంటు అయినటువంటి వైస్ ఛైర్మన్ అండ్ మేనేజ్‌మెంటు డైరెక్టర్ మీద పెట్టాలి. అలాగే ప్రభుత్వానికి నష్టం కలిగించినటువంటి విషయం జరిగింది కాబట్టి, వేరే రకమైనమైనటువంటి సెక్షన్స్ క్రింద క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి, ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటారనేది చెప్పాలని మంత్రగారిని మీ ద్వారా కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి ః ఇది రెవిన్యూ డిపార్టుమెంటు పరిధిలో జరుగుతోంది. కనుక ఆ డిపార్టుమెంటు నుంచి కలెక్టరుకు వ్రాయడం జరిగింది to get the details as what is to be done. కలెక్టరుగారు అన్ని వివరాలు సేకరించి, అక్కడ ఏమి జరగడం లేదు కాబట్టి we need to cancel అని వ్రాసి సి.సి.ఎల్.ఏ.కు పంపిచడం జరిగింది. వారి ద్వారా ఇది రెవిన్యూ డిపార్టుమెంటుకు వెళుతుంది. మీరు అడిగినటువంటి ఈ అంశాలన్నీకుడా రెవిన్యూ డిపార్టుమెంటు పరిధిలో ఉన్నాయి. ఈ విషయంలో ఒక నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు వారు తప్పకుండా మార్టిగేజ్ పెట్టడానికి అనుమతి ఉందా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలిస్తారు. Case to be registered against Vice Chairman and Managing Director…… We will certainly inform to the Revenue Department and after that it is up to them to take a decision on that matter.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఈ విషయంలో సి.బి.ఐ.వారు కేసు నమోదు చేస్తున్నారు. దీనిలో E.D. కూడా ఇంటర్‌ఫియర్ అయింది. వాళ్లు ఇంటర్‌ఫియర్ అవడం వల్ల ఈ ఆస్తి మొత్తాన్ని వారు జప్తు చేస్తారు. వారు దానిని సీజ్ చేసే పరిస్థితిలో ఉన్నారు. మన తాలుకూ ఆస్తిని వారు సీజ్ చేస్తున్నారు. కాబట్టి దీనిని ప్రభుత్వ ఆస్తిగా పరిగణించి వెంటనే స్వాధీనం చేసుకోకపోతే, దానిని గాలి జనార్దన్ రెడ్డి ఆస్తిగా పరిగణించి సి.బి.ఐ.వారు, ఇ.డి.వారు చేసుకొనే అవకాశం ఉంది. దీనివల్ల ఈ సమస్య మరింత జఠిలం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఈ లోపలే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఇది మా స్థలం we are going to take back the land అని సి.బి.ఐ.వారికి కూడా తెలియజేయాలి. ఈ విషయమై మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తే తప్ప ఈ భూమి వెనక్కి రావడం సాధ్యం కాదు. అందుకై వారు వారి పూర్తి సమయాన్ని వెచ్చించి ఆ భూమిని వెనక్కి తీసుకొనే ప్రయత్నం చేయాలి. అదే విధంగా మంత్రిగారు చెప్పినట్లుగా మేనేజ్‌మెంటు మీద క్రిమినల్ చర్యల విషయాన్ని పర్యా్య చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీశ్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి ( అసెంబ్లీ ) : బ్రాహ్మణి స్టీల్ కొరకు కడప జిల్లా వాసులు కోటి ఆశలతో ఎదురుచూశారు. 2006లో ఆ ఫ్యాక్టరీ ఇనాగరేషన్ సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రిగారు 10,000 మందికి ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ప్రకటించారు. కానీ ఇప్పటి పరిస్థితి చూస్తే ఏదైతే చేయకూడదో ఆ రకంగా ప్రభుత్వ ఆస్తిని తీసుకొని ప్రైవేట్ ఫ్యాక్టరీకి తాకట్టు పెట్టినట్టు తెలుస్తుంది. ఇది ప్రభుత్వ నియమాలకు, అప్పుడున్నటువంటి జీ.ఓ.లకు కూడా వ్యతిరేకం. కాబట్టి ఈ భూమిని తాకట్టు పెట్టడమే తప్పు అని ఒక నిర్ణయం తీసుకొని, ఆ భూమిని వెనక్కి తీసుకోవడానికి తగు చర్యలు చేపట్టాలి. అదే విధంగా, కడప జిల్లా కరువు కోరలలో ఉండే జిల్లా, అక్కడ ఉపాధి చాలా అవసరం కాబట్టి సభ్యులు చంద్రశేఖర్‌గారు చెప్పినట్లు దీనిపై త్వరగా చర్యలు తీసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి వేరొక మంచి కంపెనీకి దానిని అప్పచెప్పి ఇక్కడి ప్రజలకు ఉపాధి హామీ

ఇస్తారా? తాకట్టు పెట్టుకొనే వీలులేని భూమిని తాకట్టు పెట్టుకున్న బ్యాంకు అధికారుల మీద, ఈ దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేసిన అధికారుల మీదకూడా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

డా. జె. గీతారెడ్డి : సతీశ్ రెడ్డిగారు మైనింగ్ మరియు రెవిన్యూ డిపార్ట్‌మెంటు మంత్రులను అడగాల్సిన ప్రశ్నలను నన్ను అడుగుతున్నారు. Land cannot be pledged అని మాకు ఇంకొక జీ.ఓ. ఉన్నది.

ఆ ల్యాండును రిజిస్ట్రేషన్ చేసిన అధికారి మీద మేమెలా చర్యలు తీసుకుంటాం, that comes under the purview of the Revenue Department. You have to ask a different Question to the Revenue Department. How can I answer on behalf of that department? As a departmental Minister, I can only work within the limits of my department. I can only pass on your message to the concerned department, అంతే నేను చేయగలుగుతాను. Government is government, ఒక శాఖ ఉన్నపుడు ఆ శాఖా పరంగానే మనం మాట్లాడవచ్చు, ఆ శాఖాపరంగానే మనం యాక్షన్ తీసుకోవచ్చు. The Collector seems to have given permission, మాకు పేపర్స్ ఏమీ లేవు, ఎంక్వైరీ తప్పకుండా చేద్దాం, whatever you are suggesting today, we will certainly pass on them to the concerned departments.

MR.DEPUTY CHAIRMAN: Question No.5916(120) is postponed at the request of the Member.

**SPECIAL MENTIONS**:

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ( ఖమ్మం, వరంగల్, నల్గొండ ) : సార్, నేను నిన్న Hon'ble Minister for Civil Aviation అజిత్ సింగ్ గారు వచ్చినపుడు వారితో కొద్దిసేపు గడిపి మామునూరు దగ్గర వున్న వరంగల్ ఎయిర్‌పోర్టు గురించి అడిగాను. గతంలో అది ఫంక్షనింగ్‌లో వుండేది, ఇప్పుడు ఫంక్షనింగ్‌లో లేదు. నేను ఆ డిపార్టుమెంటు అధికారులను అడిగినప్పుడు వాళ్లు చెప్పిందేమంటే – దానికి అదనంగా మరొక వంద ఎకరాల ల్యాండ్ కావాలని అన్నారు. వంద ఎకరాలు ఇచ్చినట్లయితే వెంటనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఆ ల్యాండ్ కలెక్టర్/రెవెన్యూ అధికారుల నుంచి రావడం లేదు కాబట్టి డిలే జరుగుతోందన్నారు. నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి లెటర్ రాశాను. సాధ్యమైనంత త్వరగా ఆ వంద ఎకరాలు కేటాయించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే, తక్షణమే వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఇవ్వడానికి సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు వాళ్లు సిద్ధంగా వున్నారు కాబట్టి ఆ దిశలో మీరు డైరెక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్: అధ్యక్షా, విజయవాడ నగరంలో శ్రీ దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శాతవాహన కళాశాలను నిర్వహిస్తున్నారు. ఆ సొసైటీ బైలాస్‌ను తరచుగా మార్చుకుంటూ, యాజమాన్యాలు మారుతున్న పరిస్థితి వుంది. ఆ కళాశాలకు సంబంధించిన వందల కోట్ల రూపాయల

విలువ చేసే స్థలాలు, ఆస్తుల అమ్మకాలు జరుగుతున్నాయి. అక్కడ 1300మంది విద్యార్థులు చదువుతు న్నారు. పరిస్థితులు ఈవిధంగా వున్నందున వారిలో అభద్రతా భావం కలిగి భవిష్యత్తన్నది కనిపించ కుండా పోతున్న విధానం వుంది. అక్కడ పని చేసే కొంతమంది అధ్యాపకులకు మన ప్రభుత్వం ఎయిడ్ ఇస్తోంది. వీళ్లు గాకుండా ఎటువంటి రక్షణ లేకుండా పని చేస్తున్న మిగతా ఉద్యోగులు, సిబ్బంది అక్కడ వున్నారు. యాజమాన్యాలు మారుతూ, సంబంధం లేని వ్యక్తులు వచ్చి ఆ కాలేజీ మీద పెత్తనం చేస్తు న్నారు. ఆస్తులు లేవు, చదువు లేకుండా పోతోంది. ప్రభుత్వం కొంతమంది అధ్యాపకులకి ఎయిడ్ ఇస్తోంది. కాబట్టి విజయవాడ నగరంలో వున్న ఈ శాతవాహన కాలేజీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని సక్రమంగా నిర్వహించి, అక్కడ వున్న విద్యార్థులకు, ఉద్యోగులు, సిబ్బందికి రక్షణ కల్పించాలని, అక్కడ వున్న ఆస్తులను రక్షించాలని ఈ స్పెషల్ మెన్షన్ ద్వారా మీ దృష్టికి తీసుకొస్తూ, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ చెరుపల్లి సీతారాములుః అధ్యక్షా, వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్స్‌ను ఉద్యోగాల నుంచి తొలగింపు గురించి మీముందు స్పెషల్ మెన్షన్‌లో ప్రస్తావిస్తున్నాను. వైద్య, ఆరోగ్య శాఖలో 3700 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్స్ గత 9సంవత్సరాల నుంచి పని చేస్తున్నాను. సుప్రీంకోర్టు ఏదో ఉత్తర్వులు ఇచ్చిందనే పేరుతో 1700మందిని ప్రభుత్వం తొలగిస్తోంది. హెల్త్ అసి స్టెంట్స్‌ను రెగ్యులరైజ్ చేసే విషయంపై కేబినెట్ సబ్ కమిటీని కూడా వేశారు. హెల్త్ అసిస్టెంట్స్ ఇక రెగ్యులర్ అవుతున్నారనుకుంటున్న సమయంలో, ఉన్నటువంటి ఉద్యోగాలు పోతున్నాయని వాళ్లు ఆందో ళనకు దిగుతున్న పరిస్థితి వుంది. ఈ డిపార్టుమెంటులో ఖాళీలు కూడా వున్నాయి. గత 9సంవత్సరా లుగా పని చేస్తున్న వీళ్లను తొలగించడం అన్యాయం . కనుక సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ 1700మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించకుండా వారిని తిరిగి ఉద్యోగాలలో కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని మీ ముందు స్పెషల్ మెన్షన్ చేస్తున్నాను. ఈ విషయాన్ని మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారిని యథావిధిగా ఉద్యోగాలలో కొనసాగించాలని కోరుతున్నాను.

**PETITIONS**:

శ్రీ చెరుపల్లి సీతారాములుః అధ్యక్షా, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు పిటిషన్ సమర్పించుకుంటున్నారు. మున్సిపాలిటీస్, మున్సిపల్ కార్పోరేషన్స్‌లో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. గతంలో వాళ్ల సమస్యలపై ఆందోళన చేసిన పుడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన సిడియంఏ కొన్ని ఆదేశాలు జారీ చేశారు. అది నేటికీ అమలు కావడం లేదు. ఎన్నిసార్లు అడిగినప్పటికీ కనీసం పట్టించుకున్న పరిస్థితి లేదు. ముఖ్యమైన డిమాండ్స్ ఏమంటే – ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలి . పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న బోగస్ సొసైటీలను రద్దు చేయాలి. పియఫ్, ఇయస్ఐ, క్యాజువల్ లీవులను ఖచ్చితంగా అమలు చేయాలి . వేత

నంలో కట్ అవుతున్న డబ్బులను టియఫ్ ఖాతాలో జమ చేయాలి. కనీస వేతనం నెలకు రూ.10వేలు చెల్లించాలి. ఆలోపు జీఓ.నెం .333 ప్రకారం నెలకు రూ.6700లు ఖచ్చితంగా అమలు చేయాలి. 2009 పిఆర్‌సి అమలులో జాప్యం విడనాడాలని కోరుతూ కొన్ని డిమాండ్స్‌ను ప్రభుత్వం ముందు పెట్టడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కారం చేస్తామని గతంలో అన్నారు, కానీ అమలు కావడం లేదు . ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. కాబట్టి వాళ్లు నాకు పిటిషన్ సమర్పించారు. వాళ్ల పిటిషన్‌తో నా పిటిషన్ కూడా మీద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు.)

శ్రీ కె.యస్. లక్ష్మణరావు ( కృష్ణా, గుంటూరు ) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో, వీటిని మనం ఎపి రెసిడెన్షియల్ స్కూల్స్ అంటాం, ఒక దశాబ్ద కాలం నుంచి 540 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వారిని పర్మనెంట్ చేస్తామని స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి అంగీకరించారు. తర్వాత రోశయ్యగారు ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా 2010 ఆగస్టు 16 న ఒక రాతపూర్వక ఒప్పందంలో వీళ్లను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ వాళ్లను ఇంతవరకూ పర్మనెంట్ చేయలేదు. వాళ్లు ప్రస్తుతం ఇందిరా పార్కు దగ్గర ఆందోళన చేస్తున్నారు. వాళ్లను పర్మనెంట్ చేయాలని కోరుతూ మీద్వారా పిటిషన్ కమిటీకి పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. )

MR.DEPUTY CHAIRMAN: Now, item No.II Short Discussion on Excise Policy and ACB Raids.

శ్రీ వై.శివరామిరెడ్డి: సార్, మినిష్టర్‌గారు అందుబాటులో లేరు కాబట్టి ఈఅంశాన్ని ఇంకొకసారి తీసుకుంటే సరిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: ఓ.కె..

**Non-official Resolutions**:

SRI P.J. CHANDRASEKHAR RAO: Mr. Deputy Chairman Sir, with your permission I beg to move the resolution.

"This House unanimously resolves that the Government should control the rising prices of essential commodities and to supply the essential commodities through public distribution system."

MR.DEPUTY CHAIRMAN: Now, the question is:

"This House unanimously resolves that the Government should control the rising prices of essential commodities and to supply the essential commodities through public distribution system."

The motion was carried and adopted.

SRI CHERUPALLY SEETHA RAMULU: Mr. Deputy Chairman Sir, with your permission I beg to move the resolution.

"This House resolves that the S.C., S.T. Sub-Plan funds be spent legalizing the Nodal Agency System."

MR.DEPUTY CHAIRMAN: Now, the question is:

"This House resolves that the S.C., S.T. Sub-Plan funds be spent legalizing the Nodal Agency System."

The motion was carried and adopted.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ నిధులు ప్రక్కదారి పట్టకుండా, దుర్వినియోగం జరగకుండా సద్వినియోగం కావాలంటే సబ్‌ప్లాన్ నిధులకు చట్టబద్ధత కల్పించి నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చు చేయాలి. కాబట్టి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయాలపై తగిన చర్చ సభలో జరగాలని, తేదీని నిర్ణయించి చర్చకు అవకాశం కల్పించాలని కోరుతున్నాం . ఈ మధ్యనే 45మందిమి సంతకాలు పెట్టాం, యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ నిధులు ప్రక్కదారి పట్టకుండా చర్చించడానికి ఒక టైము ఫిక్స్ చేయమని ఛైర్మన్‌ను కోరాం . ఛైర్మన్‌గారు ఒక టైము ఇస్తామన్నారు. దయచేసి ఇప్పుడైనా ఒక సమయాన్ని కేటాయిస్తే తగిన చర్చ జరగడానికి అవకాశం వుంది, ఆవిధమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః మినిష్టర్‌గారు, మిగతా వారంతా ఉన్నపుడు చర్చ చేపడదాం, ఎలక్షన్స్ వున్నాయి కాబట్టి వాళ్లు అందుబాటులో లేరు. వచ్చే సోమవారం, 19వ తేదీన చర్చ చేపడదామా?

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ క్రింద ఈ యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ అంశాన్ని కూడా టేకప్ చేయాలనీ, షార్ట్ డిస్కషన్స్ లో దీన్ని కూడా ఇన్‌క్లూడ్ చేయాలని బిఏసి మీటింగులో నిర్ణయించడం జరి గింది. ప్రయారిటీలో దాన్ని ముందుకు తీసుకొచ్చి సోమవారం టేకప్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః 27వ తేదీ టేకప్ చేద్దామా? లేదంటే అందరితో మాట్లాడి టేకప్ చేద్దాం

.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 1.10 p.m. to meet again at 10.00 a.m. on Friday, 16th March, 2012.)

***